RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 || సంచిక : 154 || ఆదిలాబాద్ || గురువారం,నవంబర్ 07, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## ఇండ్ల జాబితా సర్వేను పరిశీలించిన కలెక్టర్

ఆదిలాబాద్, నవంబర్ 6(జి.ఎన్.ఎస్): ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం లో భాగంగా బుధవారం నుండి ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇచ్చోడ మండలంలో బుధవారం పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని ముఖరా (కె) లో పర్యటించి గ్రామంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-సమగ్ర ఎన్యుమారేటర్లు చేపట్టిన ఇంటింటి సర్వేను పర్యవేక్షించి ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

జగిత్యాల, నవంబర్ 6(ఎ.ఎం.ఎస్): జగిత్యాల పట్టణంలోని 44వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, ఏఈ చరన్, వంజరి సంఘం అధ్యక్షులు అంజనేయులు, నాయకులు దుమలా రాజ్ కుమార్, పెద్దింటి రాజు, దాసు, రాము, శంకర్, గోపి, రాములు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1,51,01,116 విరాళం అందజేసిన తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ పాలకవర్గం.మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెక్ ను అందజేసిన పాలకవర్గం.హాజరైన TGCAB చైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ చైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు.




మలేషియా తెలంగాణ అసోసియేషన్ ) దశాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు, పార్టీ ప్రతినిధుల బృందం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో మలేషియా లోని తెలంగాణ ప్రజలు మలేషియా తెలంగాణ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొని దానిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ప్రారంభించారు. అసోసియేషన్ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 9వ తేదీన జరిగే దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని ముఖ్య అతిథిగా హాజరుకావాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.తిరుపతి ఆహ్వానించారుఈనెల 9వ తేదీన జరిగే మలేషియా తెలంగాణ అసోసియేషన్ ) దశాబ్ది ఉత్సవాలకు శ్రీ కేటీఆర్ గారు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శ్రీ గోరేటి వెంకన్న గారు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ గారు, బాల్క సుమన్ గారు, పార్టీ ప్రతినిధులు హాజరుకానున్నారు

# విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడం సాహసోపేత నిర్ణయం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను అభినందించిన ఐరన్, స్టీల్ అసోసియేషన్



హైదరాబాద్ : విద్యుత్ ఛార్జీలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని స్టీల్, ఐరన్ పరిశ్రమల యజమానులు తెలిపారు. ఇది చార్జీలు పెంచితే రాష్ట్రాల్లోని స్టీల్, ఐరన్ పరిశ్రమలు మూసి వేసుకునే పరిస్థితి ఏర్పడేదని వివరించారు. బుధవారం ఐరన్ అండ్ స్టీల్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ ( tisma ) ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును అభినందించారు. బుధవారం ఉదయం tisma ప్రతినిధులు ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి అభినందించారు. విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడం, 24 గంటల పాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం మూలంగా తమ పరిశ్రమలకు గొప్ప ఊరట లభించింది అని వారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు విస్తరించాలని డిప్యూటీ సీఎం %అంఝ% ప్రతినిధులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోకి పరిశ్రమలు విస్తరించడం మూలంగా స్థానిక యువతకు ఉపాధి, ఆలయ మార్గాలు లభిస్తాయని .. పరిశ్రమలకు తక్కువ ధరలో వనరులు లభిస్తాయని.. ప్రభుత్వానికి ఆలయం సమకూరుతుందని డిప్యూటీ సీఎం వారికి వివరించారు. సీఎంను కలిసిన వారిలో జాయింట్ ప్రెసిడెంట్ ప్రమోద్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ నీరజ్ గొయెంక, జాయింట్ సెక్రెటరీ సుధాంశు శేఖర్, కోశాధికారి వినోద్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.



ఆస్ట్రేలియా. సిడ్నీలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ సందర్భంగా కలుసుకున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల శాసన బృందం..ఈరోజు ప్రధాన వేదిక ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ , సిడ్నీ లో కలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ కోయ మోషన్ రాజు సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్.

# కేశవాపురం రిజర్వాయర్ కాంట్రాక్టు రద్దు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
### టెండర్ల రద్దు తో దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా !..

హైదరాబాద్, నవంబర్ 6 : గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

కొత్త ప్రతిపాదనలు

అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఆరేళ్లు అయినా...

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేండ్లై పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది.

టెండర్లు రద్దు చేస్తూ...

2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# మహారాష్ట్ర ఎన్నికలు.. ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్‌పవార్ సారథ్యం లోని ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందజేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబైలో వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మ్యానిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు

1. గ్రామీణ ప్రాంతాల్లో 2.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన 2. లడ్కీ బహిన్ పథకం నెలవారీ సాయం రూ.1500, నుంచి 2100 కు పెంపు, 3. వరి



రైతులకు హెక్టారుకు రూ.25 వేల బోనస్, 4.వృద్ధాప్య పింఛను రూ1500 నుంచి రూ. 2100 కు పెంపు, 5.షెట్కారీ సన్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 15,000 , 6. గ్రామీణ ప్రాంతాల్లో 45,000 " పనంద్ " రోడ్ల నిర్మాణం 7. అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు రూ. 15,000 నెలవారీ జీతం, 8. సౌర , పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత, విద్యుత్తు బిల్లుల్లో 30 శాతం తగ్గింపు తదితర మైనవి. 288 శాసన సభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

# ఏపీలో మెగా డీఎస్సీ 2024 వాయిదా

అమరావతి నవంబర్ 6 : ఏపీలో మెగా డీఎస్సీ 2024 వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంది. కానీ అనివార్య కారణాల వల్ల డీఎస్సీ ప్రకటనను వాయిదా వేశారు. రెండు రోజుల కిందట ఏపీలో టెట్ ఫలితాలను వెల్లడించారు. దీంతో వెంటనే మెగా డీఎస్సీని విడుదల చేస్తారని అంతా ఆశించారు. కానీ ఇప్పుడు డీఎస్సీని తాత్కాలికంగా వాయిదా వేశారు. రెండు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.మెగా డీఎస్సీ వాయిదా పడటానికి ఎస్సీ రిజర్వేషన్లే కారణమని తెలుస్తోంది.

ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయకూడదని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నది. ఎస్సీ రిజర్వేషన్లతో ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆక్షేపిస్తున్నది. ఈ క్రమంలోనే మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. అయితే డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ రిజర్వేషన్ల అంశం కొలిక్కిరాకపోవడం, దీనిపై సీఎం నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతుందని తెలుస్తోంది.మొత్తం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదల కానుంది. ఇందులో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు,, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 పోస్టులు ఉండనున్నాయి. ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా కర్నూలు జిల్లాలో ఉన్నాయి. కాగా, డీఎస్సీని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో అనేక విడతల్లో పరీక్ష నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతోంది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేస్తున్నారు. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని విద్యా శాఖ యోచిస్తోంది.



ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు.ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుంచి సచివాలయానికి తరలివచ్చిన మహాత్మా జ్యోతిబాపూలే, సాంఘీక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల,కళాశాల విద్యార్థులు..హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తదితరులు.విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# సంపాదకీయం

## ఉద్యోగుల జీవిత బీమా పథకం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారి సర్వీస్‌కు సంబంధించి పలు ప్రయోజనకర ఉత్తర్వులను వెలువరించడం జరిగింది. అందులో భాగంగానే ప్రభుత్వ జీవిత బీమా పథకంను ఏర్పాటు చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశము ప్రభుత్వ సర్వీసులో ఉండి మరణించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రక్షణ, పదవీ విరమణ పొందిన వారికి పెద్ద మొత్తంలో ఆర్థిక వనరుల కల్పించే ఉద్దేశంతో ప్రారంభించబడింది. 1.11. 1956 తర్వాత నియామకం కాబడిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ పథకంలో సభ్యునిగా చేరాలి. 20 సంవత్సరములు నిండిన 56 సంవత్సరాల లోపు వయసు గలవారికి సభ్యులుగా చేరుటకు అర్హత కలదు. ఉద్యోగులు ఈ పథకంలో చేరడానికి కనీసం సంవత్సరం సర్వీస్ చేసి రెగ్యులర్ స్కేలు పొందుతూ ఉండాలి. నెలసరి మూల వేతనం అనుసరించి ప్రీమియం చెల్లించాలి. నెలసరి ప్రీమియం ను డ్రాయింగ్ అధికారి ఉద్యోగి వేతన బిల్లు నుంచి మినహాయించి నిర్ణీత షెడ్యూల్ బిల్లుతో పాటు ట్రెజరీ అధికారులకు సమర్పించాలి. స్లాబ్ రేటు కంటే మూలవేతనంలో 20% లేదా 20 వేల రూపాయలు మించకుండా ఏది తక్కువ అయితే అది ఇన్సూరెన్స్ డైరెక్టర్ అనుమతితో ప్రీమియం పెంచుకునే అవకాశం ఉంది. ఆదాయం పన్ను లెక్కింపులో సెక్షన్ 80సి కింద సంవత్సర కాలంలో చెల్లించిన మొత్తానికి మినహాయింపు ఉంటుంది. ఆయా స్లాబ్స్ ప్రకారం ప్రీమియం చెల్లించాలి. మొదటి ప్రీమియంను మినహాయించిన తర్వాత, సదరు ప్రీమియం మొత్తం, టోకెన్ నెంబర్, తేదీ, మినహాయించిన నెల మొదలగు వివరాలతో నిర్ణీత దరఖాస్తును సంబంధిత అధికారి ద్వారా జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి పాలసీ జారీకై పంపుకోవాలి. అదేవిధంగా మూలవేతంలో పెరుగుదల సంభవించి స్లాబులు మారినప్పుడు కూడా మరల నిర్ణీత దరఖాస్తును రెండవ పాలసీ కేటాయింపునకై పంపాలి. జీత నష్టపు సెలవులో ఉండి, ఏ ఇతర కారణాల వల్లనైనా ప్రీమియం చెల్లించబడనప్పుడు పాలసీ నిలుపుదల కాదు. విధి నిర్వహణలో చేరిన పిదప, చెల్లించాల్సిన బకాయిలను వడ్డీతో సహా రికవరీ చేయాలి. ఏ ఇతర కారణాలవల్ల పాలసీదారుని జీతం తగ్గింపబడినను తప్పనిసరిగా అమల్లో ఉన్న ప్రీమియంనే చెల్లించాలి. పాలసీదారులు భార్య, భర్త, పిల్లలను, అదే విధంగా చట్టబద్ధమైన వారసులను నామినీలుగా సూచించవచ్చు. జిల్లా ఇన్సూరెన్స్ అధికారి పాలసీలను పదవీ విరమణ తేదీ నాటికి మెచ్యూర్ అగునట్లు జారీ చేస్తారు. పాలసీదారు అనగా ప్రభుత్వ ఉద్యోగి వాలంటరీ రిటైర్మెంట్, మెడికల్ ఇన్వాలిడేషన్, ఇతర కారణాలవల్ల పదవీ విరమణ గావిస్తే ఆ తేదీ వరకు నిబంధనలకు లోబడి పాలసీ సరెండర్ విలువను పొందవచ్చు. పాలసీ మెచ్యూర్ తేదీ వరకు మిగిలిన ప్రీమియం చెల్లిస్తూ మెచ్యూర్ తేదీ నాడు పాలసీ విలువను బోనస్‌తో సహా పొందవచ్చును. సాధారణ ఎల్ఐసీ కానీ ఇతర ప్రైవేటు ఇన్సూ రెన్స్‌ల కంటే ఈ పథకంలో చెల్లించే బోనస్ ఎక్కువ. ప్రతీ 1000 రూపాయలకు 85% బోనస్ చెల్లించబడుతుంది. ప్రతి ఉద్యోగి సర్వీస్ పుస్తకం లో పాలసీ నెంబరు, నామినీ పేరు, చెల్లిస్తున్న నెలసరి ప్రీమియం, మెచ్యూరిటీ తేదీ, మెచ్యూరిటీ విలువ మొదలగు వివరాలను తప్పనిసరిగా నమో దు చేయాలి. ప్రీమియం పెరిగి రెండో పాలసీ మంజూరు కాబడినప్పుడు కూడా సదరు వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన పిదప అకౌంట్స్ స్లిప్పులను పొంద వచ్చును. పాలసీలో నిలువ ఉన్న మొత్తంపై 90% వరకు ఆయా కారణాలపై రుణాలను పొందవచ్చును. ఈ రుణాన్ని తిరిగి 12 నుంచి 48 వరకు వాయిదాలు మించకుండా తిరిగి చెల్లించాలి. దురదృష్టవశాత్తు పాలసీదారుడు శాశ్వతంగా అశక్తుడైతే, భవిష్యత్తులో కట్టబడే ప్రీమియంను నుండి గరిష్టంగా నెలకు 500 రూపాయల వరకు రద్దు పరచవచ్చును. డెత్ క్లెయిములకై రిఫండ్ ఫారం నెంబర్ -2 అడ్వాన్స్ రసీదు స్టాంపుతో, పాలసీ బాండ్, డెత్ సర్టిఫికెట్ సమర్పించి సంబంధిత మొత్తాన్ని పొందాలి. ఇతర క్లెయిములకు రిఫండ్ ఫారం, అడ్వాన్స్ రసీదు స్టాంపుతో, పాలసీ బాండ్‌ను అదేవిధంగా పాలసీ జతచేస్తూ పనిచేసిన కార్యాలయం డ్రాయింగ్ అధికారి ద్వారా పంపి క్లెయిమ్ పొందవచ్చును. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 212 ఆర్థిక, ప్రణాళిక శాఖ తేదీ 17.12.97 ద్వారా ఈ పథకాన్ని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు కూడా 1998 నుండి వర్తింపచేశారు.

# నిర్దాక్షిణ్యంగా బలవుతున్న పసితనాలు

అసమాన సమాజంలో అందరి ప్రాణాలకు ఒకే విలువ ఉండదు. కొందరి ప్రాణాలు ఒకరోజు పేపర్‌లో వచ్చే సింగిల్ కాలమ్ వార్త. ఇవాల్టి పేపర్.. రేపటికి చెల్లని కాగితం అయినప్పుడు ఆ ప్రాణాల విలువ ఎంత? అయితే, మారి సెల్వరాజ్ ఆ పేపర్ ముక్కకు విలువ ఇచ్చాడు. ఎవరికీ పట్టని ఆ ప్రాణాల గురించి చర్చించాడు. నిర్దాక్షిణ్య సమాజంలో బలవుతున్న పసితనాలను కళ్లకు కట్టినట్టు చూపించాడు. స్కూల్‌కు వెళ్లే పిల్లలు ప్రతి రోజు ఇంటి బెల్ కోసం ఎంతగా ఎదురుచూస్తారో.. సెలవు వచ్చిందంటే అంతకంటే ఎక్కువ సంతోషపడతారు. కానీ, 12ఏళ్ల శివనందన్, శేఖర్‌లు సెలవులు వస్తే అరటి తోటల్లో గెలలు మోసే పని చేయాలి. ఇష్టం లేకున్నా..తీసుకున్న అప్పు కోసం.. తల్లికి ఇచ్చిన మాట కోసం చెరువులో ఈత కొట్టడం, చేను, చెలకల్లో తిరగడం, ఆడుకోవడాన్ని ఫణంగా పెట్టాలి. చివరికి అప్పిచ్చిన వ్యాపారి దురాశతో ప్రాణాలూ ఫణంగా పెట్టాలి. పేదరికం దుర్మార్గమైనది. నిష్కర్షగా చావును స్లో మోషన్‌లో చూపిస్తుంది. నిస్సహాయత నిండిన మాన సిక చిత్రవధను మెల్లిగా దేహమంతా ఎక్కిస్తుంది. అమాయకపు పసితనాన్ని, స్వచ్ఛమైన బాల్యాన్ని క్రూరంగా ముక్కలు చేస్తుంది. ఏం సినిమా ఇది!? 'వాళై' చూస్తే ఎవరో బంధించినట్టు మనసు గింజుకుంటుంది. లేదూ? మారి సెల్వరాజ్.. ఈ చేదు ప్రాపంచిక వాస్తవాన్ని కళ్ల ముందు పరిచాడు. అందుకే, కొట్టిపారేయలేని నిజాలను కాదనలేక సినిమా చూస్తూ చలించిపోతాం. 1990ల్లో జరిగిన ఓ యదార్థ ఘటన ఆధారంగా ఈ సినిమా తీశారు. దక్షిణ తమిళనాడులోని ఓ మారు మూల ప్రాంతంలో కథ నడుస్తుంది. పాత్రలతో పాటు అరటితోటలు కూడా సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. పచ్చిక బయళ్లు, నీటి కాలువలు, బురద, పచ్చని తోటలు, కోళ్లు, మేకలు, ఆవులు, పెంకుటి ఇళ్లు.. పల్లె సహజ సోయగం సినిమాలో క్యాప్చర్ చేశారు. అంతే సహజమైన పల్లె మనసులు, పిల్లల పసితనం ఈ సినిమాలో కనిపిస్తాయి. పల్లెల్లోని బలీయమైన జీవితాలూ దర్శనమిస్తాయి. ఈ సినిమాలో కొన్ని సీన్ల గురించి కచ్చితంగా చెప్పుకోవాలి. సినిమా మొదలైన కొన్ని నిమిషాలకే ఊరిలో ఓ ముసలాయన మరణిస్తాడు. అప్పుడు శివనందన్, శేఖర్‌ల పొట్టి సంభాషణ.. సినిమా మొత్తం ఎలా సాగనుందో స్పష్టం చేస్తుంది. ముసలోడి చావుతో ఈ రోజు గెలలు కోయాల్సిన పని లేదని అంటాడు శివనందన్. కానీ, రేపు వెళ్లాల్సిందేనని గుర్తు చేస్తాడు శేఖర్. రేపు కూడా ఎవరో ఒకరు చస్తే బాగుండేది. నీకోసం రోజూ ఒకరు చస్తారు మరి! సెలవు వచ్చి ఏం లాభం, గెలలు కోయడానికి వెళ్లాలి.. స్కూల్ ఉన్నది కాబట్టే సెలవుల్లో ఇలా వెళ్తున్నాం. సెలవులు లేకుంటే స్కూల్‌కు పంపియ్యకుండా గెలల పనిలోనే ఉండాల్సి వచ్చేది!! అంటూ చెబుతాడు శేఖర్..గెలలు కోయడానికి వెళ్తూ.

. క్లాసులోనూ వాటిని మోస్తున్న ఫీలింగ్‌తో ఉండే శివనందన్ టాపర్. పూంగొడి మేడంను ఆరాధిస్తాడు. ఆరాధన సినిమా లో చిరంజీవి టైపు ఇష్టపడుతున్నట్లు ముద్దుగా చెబుతాడు. కొన్ని రోజులు పూంగొడి మేడం కర్చీఫ్ ను వెంటపెట్టుకుని తిరుగుతాడు. శివనందన్ బా ల్యంలో కొంత ఊరట పూంగొడి మేడం ఎపిసోడే.

శివనందన్ నిర్లక్ష్యంతో ఆవు పొలంలో పడిందని బ్రోకర్ ఇంటిమీదికి వచ్చి రభస చేయడంతో తల్లి చెవి పోగులు తీసి అతడి చేతిలో పెడుతుంది. బిడ్డ వేంబును కూడదీసుకుని ఏడుస్తుంటే.. తానెప్పుడూ అలా చేయనని, పరీక్షల తర్వాత సెలవుల్లో రోజూ పనికి వెళ్లుతానని, తల్లి మాట కాదనని శివనందన్ వేడుకుంటాడు. శివ నందన్ తన బాల్యాన్ని, అమాయకత్వాన్ని మెల్లిగా కోల్పోతున్న స్థితి. పూంగొడి టీచర్‌ను అక్కలా.. లేదా తల్లిలా గౌరవిస్తానని ఆ తర్వాత శివనందన్ చెబుతాడు. పసితనపు అమాయకత్వాన్ని కోల్పోవడం ఎంతటి విషాదమో.. మనకు ఎదురైన కఠిన పరిస్థితులు ఆ ఇన్నోసెన్స్‌ను మెల్లగా కిల్ చేస్తాయి. శివనందన్‌పై కౌమారదశలోనే పెద్ద బాధ్యతలు పడతాయి. తన పసితనం గాయపడుతుంటే మనం బాధపడతాం. అట్టడుగు వర్గాలకు చేరువైన ఎర్రజెండా పార్టీ గురించీ సినిమాలో చర్చ ఉంటుంది. శివనందన్ తండ్రి పోరాటాలు అని చెప్పి తిరిగి అర్ధంతరంగా తనువు చాలిస్తే కుటుంబ బాధ్యత తల్లి మీద పడుతుంది. తాను కూడా పోతే ఎలా అనే ఆందోళన నుంచే కొడుకును చిన్నప్పటి నుంచే 'ప్రయోజకుడి'ని చేయాలని ఆరాటంతో పనికి పంపిస్తూ ఉంటుంది. పేదరికంపై పేదలే పోరాడటం, వాటి విపరిణామాలు చవిచూడాల్సి రావడం మరో విషాదం. తండ్రి పోరాట స్ఫూర్తిని సుత్తె కొడవలి బొమ్మ రూపంలో కనికి అందిస్తాడు శివనందన్. కూలి పెంచడానికి కూలీలను వేరే వెహికల్‌లో కాకుండా గెలలతో నింపిన లారీ లోడ్ పైనే పంపించాలని వ్యాపారి నిర్ణయిస్తాడు. ఓ రోజు ఓవర్‌లోడ్‌తో వెళ్లుతున్న లారీ బురదలో బోల్తా పడగా.. కార్మికులూ లారీ కింద నలిగిపోతారు. లారీ కింద చిక్కుకున్న వేంబు తన చేతిని బయటికి చాచి సహాయం అర్థిస్తున్నప్పుడు కని తాను ఇష్టపడ్డ వేంబు చేతిని పట్టుకుని పిచ్చోడిలా బయటకు లాగుతున్న దృశ్యాలు.. సీన్ మారినంత సింపుల్‌గా మన కళ్ల నుంచి చెదిరిపోవు. హృదయాన్ని బలంగా తాకే ఇలాంటి సీన్లు 'వాళై' సినిమాలో చాలా ఉన్నాయి.

# నేటి ఆరోగ్యకర శిశువులే రేపటి భాద్యతగల పౌరులు

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన "శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏట 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది.

శిశు సంరక్షణ దినం-2024 థీమ్:

ఈ ఏడాది శిశు సంరక్షణ దినం-2024 థీమ్‌గా "మన భవిష్యత్తును రక్షించుకుందాం (ప్రొటెక్టింగ్ అవర్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల భద్రత, క్రమ పద్ధతిలో పెంపకం, నవజాత శిశు హక్కులను కాపాడడం, అన్ని రకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లితండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శ జీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకర తరంగా మారతారని నమ్మాలి.

చిన్నారుల భారతం:

తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధ పడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షల వరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశు మరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి "నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతి ఏట నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.

శిశు ఆరోగ్యానికి పలు జాగ్రత్తలు: తల్లి ఆరోగ్య ప్రభావం పిల్లలపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్రసానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువును వెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యం చేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాది వరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా "శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, మన చిన్నారుల ఉజ్వల భవితకు అవసర పోషణనిద్దాం.

# శాస్త్ర పరిశోధనలో సిద్ది పొందిన తాపసి సి.వి.రామన్



విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు.

"విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.

అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్ఠాత్మకమైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కమల్ హాసన్

కమల్ హాసన్ విశిష్ట నటుడే కాదు ఒక విచిత్రమైన వ్యక్తి, మంచి కథకుడు, స్క్రీన్ ప్లే రచయిత, నిర్మాత, దర్శకుడు... అజ్ఞాత సంగీత దర్శకుడు కూడా. తను నటించే సినిమాలో ఏదో ఒక ప్రత్యేకత వుండాలని, రొటీన్ పాత్రలకు అది భిన్నంగా వుండాలని కోరుకునే వ్యక్తి. దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమ నుంచి బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ కూడా తన ప్రత్యేకతను నిలుపుకున్న ఒక మంచి నటుడు. చలన చిత్రరంగానికి ఆయన ఒక 'వసూల్ రాజా'. భారతీయుడు సినిమా రెండు వందల మిలియన్లు ఆర్జించి పెట్టిన విషయం ఈ మాటను నిజం చేసింది. నవంబర్ 7, 1954న తమిళనాడులోని రామనాథపురానికి చేరువలో వున్న పరమక్కుడి పట్టణంలో జన్మించాడు. కమల్ హాసన్ అసలు పేరు పార్థసారథి శ్రీనివాసన్. తండ్రి డి.శ్రీనివాసన్ న్యాయవాద వృత్తిలో వుండేవారు. కమల్ తల్లి రాజలక్ష్మి మంచి డ్యాన్సర్. కమల్ ప్రాథమిక విద్యాభ్యాసం పరమక్కుడిలోనే జరిగింది. తరువాత వారి కుటుంబం మద్రాసులో స్థిరపడింది. మైలాపూరులోని శాంతోం పాఠశాలలో కమల్ చదువు కొనసాగింది. 1960 అక్టోబరులో కళత్తూర్ కన్నమ్మ' సినిమాలో నటించాడు. ఆ సినిమాను తెలుగులో 'మావూరి అమ్మాయి' పేరుతో అనువదించి ఆంధ్రదేశంలో విడుదల చేయగా. తొలి ప్రయత్నంలోనే ఉత్తమ బాలనటుడుగా రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు.

కమల్ తల్లి రాజలక్ష్మి తంగప్పన్ వద్ద నాట్యం నేర్చుకుంటూ వుండేది. ఆ సమయంలోనే కమల్ చదువుకుంటూనే కొన్ని సినిమాలలో చిన్నచిన్న పాత్రలు పోషిస్తూ ఉండేవాడు. అలా తన తొలి వెండితెర పరిచయం 1970లో విడుదలైన శాండో చిన్నప్ప దేవర నిర్మించిన 'మాణవన్' చిత్రం లో కమల్ కుట్టి పద్మిని చేసే డ్యాన్స్ సన్నివేశంలో ఆమెతో కలిసి కనిపిస్తాడు. డ్యాన్స్ డైరెక్టర్ తంగప్పన్ నిర్మించి దర్శకత్వం వహించిన 'అణ్ణై వేలంకణ్ణి' సినిమాలో కాసేపు జీసస్ క్రైస్ట్‌గా కనిపిస్తాడు. కమల్ కొంతకాలం తంగప్పన్ వద్ద సహాయకుడిగా ఉంటూ డ్యాన్స్ నేర్చుకున్నారు. 1973లో ముత్తురామన్ నిర్మించిన 'కాశి యాతిరై' సినిమాలో తంగప్పన్‌కు సహాయ డ్యాన్స్ డైరెక్టర్‌గా పనిచేశాడు. అదే సంవత్సరం కె.బాలచందర్ తొలిసారి కమల్ హసన్ చేత 'సొల్లత్తాన్ నినిక్కిరేన్' అనే సినిమాలో ఒక ప్రతినాయకుడిగా ప్లేబాయ్ పాత్రను పోషింపజేశారు. తరువాత 'అరంగేట్రం' సినిమా విజయంతో హిందీలో పునర్నిర్మించిన 'ఆయినా' సినిమాలో రాజేష్ ఖన్నాతోబాటు కమల్ కూడా నటించారు. హిందీలో అతడు నటించిన తొలి చిత్రం ఇదే కావడం విశేషం. తరువాత 1974లో తమిళంలో చాలా సహాయక పాత్రలు పోషిస్తూ వచ్చాడు. వాటిలో 'గుమస్తావిన్ మగళ్', ' 'నాన్ అవనిల్లై' సినిమాలు ముఖ్యమైనవి. సేతుమాధవన్ మలయాళంలో నిర్మించిన 'కన్యాకుమారి' సినిమాలో హీరోగా నటించే అవకాశం వచ్చింది. అందులో రీటా భాదురి హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో నటనకు కమల్‌కు తొలి ఫిలింఫేర్ బహుమతి లభించింది. 1975లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అపూర్వ రాగం' (తెలుగులో తూర్పు పడమర) సినిమా హీరోగా మంచి బ్రేక్ ఇచ్చింది. రజనీకాంత్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేశాడు. ఈ సినిమాకు కమల్‌కు ఇది రెండవ ఫిలింఫేర్ బహుమతి. బాలచందర్ దర్శకత్వంలో 1976లో 'మన్మధ లీలై' అనే సినిమా లో కమల్ హీరో. ఈ సినిమాతోనే జయప్రద, వై.విజయ, హేమా చౌదరి తొలిసారి వెండితెరకు పరిచయమయ్యారు. విజయవంతమైన ఈ చిత్రాన్ని తెలుగులో 'మన్మధలీల'గా, హిందీలో 'మీఠీ మీఠీ బాతే'గా 1977లో డబ్ చేశారు. ఈ చిత్రం కమల్‌కు ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచి అతనికి హీరోగా మంచి హోదా కలిపించింది.

# ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

**నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న అధికార యంత్రాంగం**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు గంగారాం డిమాండ్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 06( వుదయం ): జగిత్యాలలో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయిందని, గంటల్లో వేయిళ్లలకొద్దీ బిల్లుల రూపంలో అమాయకుల రక్తం తాగుతున్నారని నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారం ఆరోపించారు.

బుధవారం జగిత్యాల లో పాత్రికేయలతో మాట్లాడుతూ గత 15 రోజులుగా ప్రైవేట్ ఆస్పత్రిలో పై చర్యలు తీసుకోవాలని అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్లో చేస్తున్న 11 అంశాలపై కూడిన వినతి పత్రం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమన్నారు.

రాష్ట్ర మెడికల్ బోర్డు నిమ్స్ వారు నిర్ణయించిన రేట్లు కాకుండా నచ్చిన రేట్లలో బిల్లులు వేస్తూ అమాయకులను దగా చేస్తున్న హాస్పిటలపై తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా మెడికల్ సూపర్డెంట్, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, స్పందించి అధిక మొత్తంలో బిల్లులు గుంజుతున్న హాస్పిటల్ లపై చర్యలు తీసుకోవాలని గంగారాం డిమాండ్ చేశారు. హాస్పిటల్స్ ల్యాబ్స్ లో అనుమతి పత్రం ఒకరిది చేసేవారు మరొకరు అవగాహన లేని వారితో పరీక్షలు చేయించి రిపోర్ట్స్ తారుమారు అవకాశం ఉందని తీసుకొని ఇలాంటి హాస్పిటల్ పై చర్యలు తీసుకొని ఎడల యెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యడానికి కూడా వెనకాడబోమని గంగారాం డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలగందుల రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, నియోజకవర్గ ఇన్చార్జి సంగెపు ముత్తు, మండల అధ్యక్షులు బాలే వరుణ్ కుమార్, జిల్లా ఇన్చార్జి నక్క రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ సాతారం పద్మ, జిల్లా కన్వీనర్ వరి కోట శైలజ , సభ్యులు చొప్పదండి చంద్రయ్య సతీష్ గడుగు విజయ్, సభ్యులు పాల్గొన్నారు.

# పరకాల పదో వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అధ్యక్షతన కుల గణన సర్వే.

**- ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ.**



పరకాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా,రాజకీయ కుల గణన స్థితిగతులపై రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు పరకాల మున్సిపాలిటీ పరిధి పదవ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అధ్యక్షతన కులగణన కార్యక్రమాన్ని చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన కుల గణన సర్వేలో భాగంగా పరకాల మున్సిపాలిటీ పరిధి పదవ వార్డు యందు సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కులగనన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వార్డ్ ప్రజలందరూ ఇంటింటికి చేసే సర్వేకు సహకరించి పూర్తి వివరాలు అందజేసి రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి , గౌరవ కౌన్సిలర్లు మడికొండ సంపత్ ఏకు రాజు , దామెర మొగిలి , బండి రాణి సదానందం గౌడ్ , మార్కఉమా రఘుపతి గౌడ్ , నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ ,కమిషనర్ సుష్మ , స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ , ఆర్వో రఘుపతి , ఎ. ఇ, వార్డు ఆఫీసర్,మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కులగనన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లేశంగౌడ్..




పరకాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే చేసే అటువంటి సర్వే అధికారులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి కుటుంబ వివరాలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేసినారు. గ్రామస్తులంతా కూడా సర్వే అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని గ్రామస్తులను కోరినారు. ఈ కార్యక్రమంలో పుట్ట ఓంకార్ పరకాల మండల అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం దండ్రే శంకర్ మాల కుల సంఘం అధ్యక్షులు మరియు బోలిపెల్లి మల్లయ్య గౌడ కుల సంఘం నాయకులు

బోలిపెల్లి ప్రభాకర్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వైనాల ప్రభాకర్ రజక కుల సంఘం నాయకులు బండారి ఘటోత్కజా, బొల్లిపల్లి రవి, ఆముదాల పెల్లి మహేందర్, రవి, రవీందర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పదవులు పీకేస్తా

**ముఖ్యమంత్రిలకు మహిళా అఘోరి హెచ్చరిక**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ,నవంబర్06(వుదయం ప్రతినిధి): బోడపాటి వరప్రసాద్ , సెంటర్ రామచంద్రపురం ధర్మాన్ని కాపాడకపోతే మీ పదవులు పీకేస్తానంటూ మహిళా అఘోరి ముఖ్యమంత్రిలకు ఘాటు హెచ్చరిక చేశారు బుధవారం పంచారామ క్షేత్రం దక్షిణ కాశి ద్రాక్షారామ భీమేశ్వరాలయం లో అగోరి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మాట్లాడుతూ ధర్మం కోసం తన ప్రాణాలర్పించడానికి సిద్ధమని సీఎం అయినా పీఎం అయినా తనకు లెక్క లేదని దమ్ముంటే తనని ఆపుకోవాలని గోహత్యలు వెంటనే ఆపాలని మహిళలపై దాడులు అరికట్టాలని తెలంగాణలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని వాటిని ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశిస్తూ ఎవరి పదవైనా ఎలా పీకేయాలో నాకు తెలుసు అని అన్నారు లోక కళ్యాణం కోసమే తాను దేవాలయాల సందర్శన చేస్తున్నట్లు తెలిపారు నేను ఏమి పూజలు చేస్తానో,

ఏమి చేయాలో తనకు తెలుసుని ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత మీ అందరిపై ఉందని హెచ్చరించారు మీరు లోక కళ్యాణం కోసం పాటుపడక్కర లేదని మీ ఇంటిని మీ కుటుంబాన్ని కాపాడుకుంటే చాలని అన్నారు దమ్ముంటే తనను ఆపుకోవాలని సవాలు విసిరారు

## ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూల్ జారీ

బోథ్, నవంబర్06(వుదయం ప్రతినిధి): 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫీజు చెల్లింపు తేదీల షెడ్యూల్ విడుదలైందని ఆదిలాబాద్ డీఐఈవో రవిందర్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మీడియాకు ఫీజు చెల్లింపు వివరాలను వెల్లడించారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 26 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. అపరాధ రుసుముతో డిసెంబరు 27 వరకు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించిందని వివరించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జెడ్పిఎస్ఎస్ అచలాపూర్ విద్యార్థి ఎంపిక



బెల్లంపల్లి, నవంబర్06 (వుదయం ప్రతినిధి)ఈ నెల05న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రేసోనెన్స్ వరల్డ్ స్కూల్ లో జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ టోర్నమెంట్ లో తాండూరు మండలం అచలపూర్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న ఏ.రాజ్ కుమార్ మంచిర్యాల జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పిడి ఏ సాంబమూర్తి తెలిపారు.

ఈ నెల 07 నుండి 09 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ లో జరుగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నాట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉమాదేవి, ఉపాధ్యాయులు డి. రాజేశ్వర్ రావు, ఎస్. శ్రీనివాస్ , సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్, భాస్కర్, రవి, కె.శ్రీనివాస్, అంజిరెడ్డి, డి. శ్రీనివాస్ ,జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ ఫణి రాజా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిలుకమ్మ, అచులాపూర్ గ్రామ పెద్దలు అభినందించారు.

## కురుమూర్తి స్వామి ఆభరణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

దేవరకద్ర, నవంబర్06(వుదయం ప్రతినిధి): శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కురుమూర్తి స్వామి వారి ఆభరణాలకు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమూర్తి స్వామి దేవాలయానికి బ్యాండ్ మేళాలతో, భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపుగా బయలుదేరాయి. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలోని రహదారులు జనసంద్రంతో కిటకిటలాడాయి.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( వుదయం ) :ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్ళి దాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల విషయంపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లతో కలసి లక్ష్మణ్ కుమార్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కటింగ్ పేరిట మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోల్లు సాఫీగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ప్యాడి ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లీనింగ్ మిషనరీ కానీ మ్యాచ్రు ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని, ఐకెపి సెంటర్లలో హమాలీల ఇబ్బంది లేకుండా క్లీనింగ్ మిషన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తాలు తప్ప తరుగు వంటివి క్లీనింగ్ అయిన తర్వాత రైతులకు తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రస్తుత సీజన్ ప్యాడ్ ని ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులు సహకరించాలని ఆదేశించారు. చిన్నపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్బుగ్గారం మండలం చిన్నపూర్ లో ధర్మపురి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల జ్యోతి లక్ష్మణ్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,చందయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, గట్టు గంగారాం, బుర్ర రమేష్, ధమ్మ లక్ష్మణ్, గజ్జెల జనార్దన్, గడ్డం నారాయణ, చల్ల తిరుపతి, శంకరయ్య, ఎమ్మార్వో మాజిద్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపిఓ అఫ్జల్, సిఈఓ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 06(వుదయం ప్రతినిధి) జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాల నెట్ సేవలపై బిఎస్ఎన్ఎల్, జియా, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్లు తో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల వరకు ఇంటర్నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అన్ని ఆన్లైన్ సేవలు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విధానాలు ప్రతి వ్యక్తికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పలిమేల, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని టవర్లు ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు జారికి చర్యలు తీసుకుంటామని జిల్లా స్థాయి కమిటీ సమావేషం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 189 గ్రామ పంచాయతీలకు అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నాయని మిగిలిన గ్రామ పంచాయతిలకు సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ సర్వీస్ ప్రొవైడర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఊట్కూరు అశోక్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 6 వుదయం ప్రతినిధి: పార్టీ అభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్గౌడ్ నిరంతరం శ్రమిస్తారని పార్టీ నాయకులు ప్రజలు అన్నారు. రాజపేటలో బీజేపీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు పార్టీకార్యకర్తలు అభిమానులు మంగళవారం రాత్రి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజేపీ రాజపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, మండల కార్యదర్శి సాధనబోయిన శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసోజు సంపత్, బిజెవైఎం మండల అధ్యక్షుడు మార్క శివ, ప్రధాన కార్యదర్శి కోయ మధు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, బూతు అధ్యక్షులు, చిగుళ్ల బిరప్ప, చింతం వేణు, బిర్రు సురేష్, నాయకులు జెన్న సిద్ధులు, వనం నందు,

ఎక్కలదేవి శ్రీహరి, సంగెం వేణు, గవ్వల అనిల్, కాకళ్ల సిద్దులు, దప్పు రాజు, ఎం డి ఖాజా, కోయ హరినాద్,చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ.

- ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి
- స్టేషన్ రికార్డులు పరిసరాల విషయంలో శుభ్రత పాటించాలి

## జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



కాగజ్ నగర్, నవంబర్6,(వుదయం ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు బుధవారం రోజున సిర్పూర్ (టీ) , చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్సై లను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మద్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు, కాబట్టి సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గి ఉండాలని అన్నారు. అదేవిదంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం%శీ%ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానంను పోలీస్ స్టేషన్ లో అమలు చేయాలని సూచించారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 X 7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్త చేయాలని సూచించారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు వద్ద గల చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న టి.జి.ఎస్.పి పోలీస్ సిబ్బంది యొక్క విధులు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కౌటల సిఐ రమేష్, సిర్పూర్ (టి) ఎస్.ఐ కమలాకర్ ,చింతల మానేపల్లి ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానా లో మందులు అందించాలి...

## : సీపీఐ నాయకులు ఎం శంకర్



కుత్బుల్లాపూర్, నవంబర్ 6,(వుదయం ప్రతినిధి ),బస్తీ దావఖనలో మందులు అందించాలని రక్త పరీక్షలు చేయాలని కోరుతూ వైద్యాధికారులకు కూకట్పల్లి మండల సిపిఎం నాయకులు మేడ్చల్ జిల్లా కమిటీ నాయకులు ఏం శంకర్ పి ధర్మారావు కృష్ణారావు లు మేడ్చల్ జిల్లా వైద్యాధికారులను కలిసి వినతి పత్రము అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హనుమాన్ నగర్ బస్తి దావకాన తోపాటు కూకట్పల్లి కుత్బుల్లాపూర్ సర్కిల్లో ఉన్నటువంటి అన్ని బస్తీ దావకానాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి మందులను అందుబాటులో ఉంచి రక్త పరీక్షలు చేయాలని గత సంవత్సర కాలం నుండి బస్తి దాకానాల్లో రోగులకు ఎలాంటి మందు బిల్లలు ఇవ్వడం లేదని బిపి షుగర్ మాత్రలు కూడా ఇవ్వడం లేదని రక్త పరీక్షలు చేయడం లేదని అన్నారు. దీనిపై వివరణ కోరగా గత 8 నెలల నుండి స్టాక్ రావడం లేదని ఏఎన్ఎంల కొరత ఉందని ఇట్టి విషయంపై ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియజేస్తున్నామని చెప్పారు.

ఇకపై స్టాక్ రిలీజ్ చేసే విధంగా పై అధికారులతో మాట్లాడుతానని రక్త పరీక్షలు కూడా చేసే విధంగా చర్యలు చేపడతామని ఏఎన్ఎం లేని చోట భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ఈ నెల 12న, సింగారం ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 6 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం సింగారం గ్రామంలోని మహిమాన్విత అతి పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 12వ, తేదీన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు చంద్రశేఖర్, సభ్యులు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ప్రత్యేక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 12వ తేదీన ఉదయం 9 గంటలకు ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరుగుతాయని కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పూజలో పాల్గొనే దంపతులు 516 రూపాయలు ఒకరోజు ముందే చెల్లించి రసీదు పొందాలని వివరించారు. మామిడాల రోహితాచార్యులు పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# రాజపేట మండలంలో మొదలైన ఇంటింటి సర్వే



యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 6 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలంలో ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమైంది. రాజపేట మండలంలో 83 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది సూపర్వైజర్లు నియమించబడ్డారు. మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ పర్యవేక్షణలో ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్ సర్వే ప్రారంభమైంది. మూడు రోజులపాటు ఇంటింటికి స్టిక్కరింగ్ వేసి అనంతరం బీసీ కుల గణన సామాజిక, ఆర్థిక రాజకీయ కుల ఉపాధి ఇతర అంశాలపై సర్వే నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ప్రత్యేక అధికారి కోరారు.

# మంగళ్ యాన్ పై అవగాహన సదస్సు.



కాగజ్ నగర్, నవంబర్6, (వుదయం ప్రతినిధి) : కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగం నేతృత్వంలో ఇస్రో అంగారకుడి మీదికి ప్రయోగించిన మంగళయాన్ పై (మార్స్ ఆర్బిటర్ మిషన్) పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదులోని ప్లానిటరీ సైన్స్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ కుమార్ హాజరై విద్యార్థులకు ఇస్రో ప్రయోగిస్తున్న వివిధ ఉపగ్రహాల గురించి ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. 2013 లో భారత దేశం అంగారకుడిపై పరిశోధన కొరకు మంగళ్ యాన్ ప్రయోగించి ఎన్నో రహస్యాలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.అనంతరం అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపే విధానం,రాకెట్ పని తీరును వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్ధన్,

కార్యక్రమ సమన్వయకర్త బి రోజు మేరీ, అధ్యాపకులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నవోదయ విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): మండలంలోని,క ొత్తూర్,బందనపల్లి,రాగన్నగ ూడెం,కిష్టాపురం,మైలారం,బురాహన్ పల్లి, గ్రామంలో..తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనీ, ఎమ్మెల్యే యశస్విని ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో పాల్గొనట్లు తెలిపారు, ధాన్యం కొనుగోలుల్లో మిల్లర్లు రైతులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్య%శీ% కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల నాయకులు న ి ర ి క ొ ం డ ి కృష్ణారెడ్డి,నాగేశ్వరరావు,గోవర్ధన్ రెడ్డి,భూక్య సమ్మయ్య, ఉల్లెంగుల యాదగిరి,సుదర్శన్ రెడ్డి,చిర్ర మల్లయ్య,ఓరుగటి వెంకన్న,బొమ్మెర కళ్యాణ్,పీరాని ప్రవీణ్,మరియు కొత్తూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లా రెడ్డి,మద్దెల వెంకన్నా,బురహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, బంధన పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్, మండల ముఖ్య నాయకులు, ఐకెపి నిర్వాహకులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న కాచనపల్లి,అశ్వాపురం లో జరిగే విప్లవ అమరవీరుల బహిరంగ సభలను జయప్రదం చేయండి( CPIML న్యూడెమోక్రసీ)



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఈ విప్లవద్యమంలో అమరవీరుల స్మారక బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాల్వంచ సబ్ డివిజన్ నాయకులు కామ్రేడ్ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోదావరి ప్రతిఘటన ఉద్యమంలో ప్రజల సమస్యల కోసం ఎంతోమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత కుటుంబాలను వదిలి ఉద్యోగాలను వదిలి గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమంలో అమరులైనారు. పేద ప్రజల కోసం వారు పని చేశారు కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు నుండి నిన్న రోల్లగడ్డ ఎన్కౌంటర్ లింగన్న వరకు ఎంతోమంది బూటకపు ఎన్కౌంటర్లో మరణించారు. తెల్ల బట్టల వాళ్ళను చూస్తే భయపడే ఆదివాసీలను,గిరిజనులను వెనుకబడిన వారిని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతం చేసి పోరాడే హక్కులను నేర్పించింది. దున్నేవాడికే భూమి నినాదంతో వేలాది ఎకరాల భూమిని పంచి పెట్టింది. ఈ వీరపుత్రుల ఆశయం మహోన్నతమైనది వీరి ఆశయమైన నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం అయ్యే వరకు పోరాటం తప్ప మరో మార్గం లేదు. నవంబర్ 1 నుండి 9 వరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల స్మారక సభలను బహిరంగ సభలను నిర్వహిస్తున్నాం. ఈనెల 8న ఉదయం అశ్వాపురం,సాయంత్రం కాచినపల్లిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర జిల్లా నాయకులు జే వి చలపతిరావు,ఆవునూరి మధు,వి సంధ్య,ముక్తి సత్యం,గౌని ఐలయ్య,జె సీతారామయ్య,గౌని నాగేశ్వరరావు,తుపాకుల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను,నరసింహారావు,ఎంకన్న,రాము,రమేష్,కృష్ణ,భాస్కర్,ఎల్లయ్య,నాగయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.175 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన.

## ఎమ్మెల్యే జీఎస్సార్.



భూపాలపల్లి నవంబర్06(వుదయం ప్రతినిధి): భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాల్లో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.విస్తృతంగా పర్యటించారు. మొగుళ్లపల్లి(64), గణపురం(72), భూపాలపల్లి(39) మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 175 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.1,75,20,300 విలువైన చెక్కులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. మూడు చోట్ల చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లుతెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..బిమొగుళ్లపల్లి లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మండల కేంద్రంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని ధర్మారావుపేట రోడ్డులో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, ప్రారంభించారు. ఈ అన్ని కార్యక్రమాలల్లో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

**వరి ధాన్యాన్నికి ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలి.**

**సొసైటీ డైరెక్టర్ మహిళా నాయకురాలు సునీత**



ఖానాపురం నవంబర్ 6 ఉదయం ప్రతినిధి.కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి పది నెలలు కవస్తున్న నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సొసైటీ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు వేములపల్లి సునీత ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. రైతులు పండించిన వరి ధాన్యానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేస్తూ, రైతుల పంట రుణాలు నేటి వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, వృద్ధులకు వికలాంగులకు పాత పెన్షన్ తప్ప నేటి వరకు పెంచిన కొత్త పెన్షన్ అందలేదని, రైతులకు రైతుభరోసా జాడ లేదని ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి జిల్లా: కల్వ శ్రీరాంపురంలో నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు వైభవంగా



పెద్దపల్లి జిల్లా, కల్వ శ్రీరాంపురం నవంబర్06(వుదయం ప్రతినిధి): మండలంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం యువనాయకుడు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, స్వీట్లు పంచుకుని, టపాసులు పేల్చి ఆనందోత్సాహంతో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిట్టు, సంపత్ అన్న, చిలుముల కుమార్, సదానందం తదితరులు పాల్గొని మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఏడాది జన్మదిన వేడుకలను మరింత ఆనందంగా జరుపుకునే మనోహర్ రెడ్డికి పలువురు స్థానికులు శుభాకాంక్షలు అందించారు. యువతలో ప్రముఖత కలిగిన ఆయన, తన సహచరులతో కలిసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

# నేడు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 06(వుదయం ప్రతినిధి)

నేడు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు మంథనిలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు ఉదయం 8-00 గంటలకు మంథని లో సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో 75 లక్షలతో నిర్మించబోతున్న నూతన కెడిసిసి భవనాన్ని శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు మల్హార్ మండలంలో ఉదయం 10-00గంట లకు మండలంలోని కొండంపేట పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని వెల్లడించారు ఉదయం 11-00గంటలకు కాటారం లో నూతనంగా మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ప్రారంభం చేసి అక్కడే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని అన్నారు ఉదయం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ గాండ్ల (రెడ్డి గాండ్ల) కుల బంధువులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాశ్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొంటారని పేర్కొన్నారు.

# కుల గణన సర్వేను ప్రారంభించిన మేయర్...




కుత్బుల్లాపూర్, నవంబర్ 6,(వుదయం ప్రతినిధి ),రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమాన్ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ సాబేర్ అలి, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులతో కలిసి 12వ డివిజన్ పరిధిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర సర్వే నిర్వహించి, ప్రతి కుటుంబం యొక్క సామాజిక ,ఆర్థిక స్థితి, విద్యా స్థాయి, ఉపాధి పరిస్థితులు, రాజకీయ ప్రయోజనం, కుటుంబం ఆర్థిక పరిస్థితి పై సర్వే నిర్వహించనున్నారని, సర్వే ద్వారా చేపట్టిన సమగ్ర సమాచారం ఆధారంగా రానున్న రోజుల్లో ప్రభుత్వం పలు పథకాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని, వివిధ పథకాలకు ఎవరు అర్హులో తెలుసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక డివిజన్ నాయకులు, ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యాసాధన లక్ష్యంగా పిడిఎస్యు పనిచేస్తుంది... వేణు.




కోదాడ టౌన్ నవంబర్ 6(వుదయం)కోదాడ పట్టణంలోని స్థానిక వాగ్దేవి కళాశాలలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు డి వేణు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తూ శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా పిడిఎస్యు పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్షయ్ శ్రావ్య త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## భూతం శ్రీనివాస్



కోదాడ టౌన్ నవంబర్ 6(వుదయం)కోదాడ పట్టణంలో మహిళపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షుడు భూతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం ఓ మహిళపై ఆర్ఎంపి వైద్యుడు దాడి చేశాడనే వార్తలు రావడం చాలా బాధాకరం అన్నారు. అతను అసలు ఆర్ఎంపీ వైద్యుడే కాదని తమ సంఘానికి అతనికి ఎటువంటి సంబంధం లేదన్నారు.అతనిపై ఎటువంటి చర్యలు తీసుకున్న తాము స్వాగతిస్తామన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించే తమపై దాడి చేసిన వ్యక్తి ఆర్ఎంపి వైద్యుడు అంటూ వస్తున్న వార్తలను ఖండించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఖాజా, కార్యదర్శి కాసాని సత్యం గౌడ్,కోశాధికారి పాలడుగు నాగరాజు,కందుల శ్రీకాంత్,శ్రీనివాన్,చారి,నాని, అంజిరెడ్డి,సైదా ఖాన్, జానీ, సైదులు,కొండల్,వెంకటేశ్వర్లు, రంగా,నివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# కదిలే ప్రసూతి దవాఖాన 320 మందికి పురుడు పోసిన ఈఎంటి ఆత్మరావు. జాతీయ అవార్డుతో సత్కారం

కాసిపేట నవంబర్ 6 (వుదయం విలేకరి)20 ఏళ్ల క్రితం ఇళ్లలోనే సాధారణ ప్రసవాలు జరిగేవి కానీ నేడు బిడ్డ కడుపులోకి వచ్చిన నాటి నుండి డెలివరీ అయ్యే వరకు కాస్ట్లీ కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చింది కొందరు వైద్యులు సాధారణ ప్రసవాలను కూడా పేషంట్ల ను భయభ్రాంతులకు గురిచేసి సిజేరియన్ చేస్తున్నారు అమాయక ప్రజలనుండి డబ్బులు లాగుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి నేడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో వెలుస్తున్న ప్రసూతి ఆస్పత్రులే దీనికి నిదర్శనం కానీ దీనికి భిన్నంగా అత్యవసర సేవలు అందించే 108 లో పనిచేసే ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దుర్గం ఆత్మ రావు 320 మందికి సాధారణ పురుడు పోసి హౌరా అనిపిస్తున్నాడు ఈ సేవలను గుర్తించిన ప్రభుత్వం జీవీకే సంస్థ ద్వారా జాతీయ అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించింది

## ఆత్మ రావు ది నిరుపేద కుటుంబం



కాసిపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం ఆత్మ రావు నాగు బాయి దశరథ్ దంపతుల రెండవ సంతానం చిన్ననాటి నుండి చదువు పట్ల ఆసక్తి పెంచుకున్న ఆత్మ రావు పేదరికం వల్ల ప్రభుత్వ బడుల లోనే చదువుకున్నాడు అయిన ఆసక్తిని గమనించిన అమ్మానాన్న లు ఆయన ను ప్రోత్సహించి ఉన్నత చదువులు చదివించారు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని 2007లో 108 లో ఈఎంటి గా విధుల్లో చేరాడు 16 ఏళ్లుగా గ్రామీణ మారుమూల గిరిజన ప్రాంతాలలో నే సేవలను కొనసాగించడం విశేషం ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు సేవలు అందించడంలో నే ఆత్మ సంతృప్తి ఉంది అని అంటున్నారు

## కోతలు లేని ప్రసవాలు జరగాలి ఈఎంటి ఆత్మ రావు



పురిటి నొప్పులతో బాధపడే ఏ ఆడపడుచు కు అయిన సాధారణ ప్రసవాలు జరగాలి మారుమూల గిరిజన ప్రాంతాలలో నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి బిల్లులు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాంటి వరి కోసమే 108 అత్యవసర సేవలు అందిస్తుంది అందులో భాగంగానే మా ద్వారా కూడా సాధారణ ప్రసవాలు చేసి కోతలు లేకుండానే పురుడు పోయాలనే సంకల్పంతో పనిచేస్తున్నాము దీనివల్ల సాధారణ సామాన్య గిరిజన కుటుంబాలకు ఎంతో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

## అత్యవసర సేవలకు కేరాఫ్ ఆడ్రస్ ఆత్మ రావు



అత్యవసర సేవలకు ముందుగా గుర్తొచ్చేది ఆత్మ రావు వే గత ఏడాది బెల్లంపల్లి మండలం మరుగురుజాల కు చెందిన యువకుడు గోమాస క్రాంతి కుమార్ బెల్లంపల్లి వద్ద ప్రమాదవశాత్తు రైలు నుండి కింద పడి రెండు కాళ్ళు కోల్పోయి ప్రాణాపాయస్థితిలో ఉన్నాడు వెంటనే స్పందించి ప్రాథమిక వైద్య సేవలు అందించి ఆయనను ఆసుపత్రికి తరలించారు సకాలంలో స్పందించిన ఆత్మ రావు వల్ల ఆయనకు ప్రాణ ప్రాయం తప్పింది అలాగే కాసిపేట గని లో విధులు నిర్వహించి పాత బెల్లంపల్లి ఇంటికి బైక్ పై వెళ్తున్న కార్మికుడు కళ్యాణ్ చక్రవర్తి సోమగూడెం వద్ద వెనకాల నుండి కారు బలంగా ఢీ కొట్టింది ఈ ఘటనలో స్పృహ కోల్పోయి అపారస్మర స్థితిలో కి వెళ్లాడు వీధుల్లో లేకున్నప్పటికీ అటుగా వస్తుండగా విషయం తెలుసుకున్న ఆత్మ రావు సమయస్ఫూర్తి ప్రదర్శించి సి పి ఆర్ ద్వారా గని కార్మికుడికి పునర్జన్మను ఇచ్చాడు బెజ్జూర్ మండలం సిద్దాపూర్ లో ఇద్దరు రైతు కూలీలు అడవిలోకి వెళ్ళగా పులి దాడి చేసి గాయపరిచింది ఇందులో ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉండగా వారికి సకాలంలో ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడాడు ఇదిలా ఉండగా ప్రసవ వేదనతో బాధపడే ఆడపడుచులకు అండగా నిలిచి ఆసుపత్రికి వెళ్లకుండానే 108 లో 320 మందికి సాధారణ ప్రసవాలు చేసి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు గత ఏడాది ఈయన అత్యవసర సేవలను గుర్తించిన జీవీకే సంస్థ చైర్మన్ జీవీకే రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ టెక్నీషియన్ జాతీయ అవార్డు ను ఇచ్చి ఘనంగా సత్కరించింది

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం



గంగారం నవంబర్ 6 (వుదయం ప్రతినిధి )నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున గంగారం మండలం కోమట్లగూడెం లో కామ్రేడ్ గోగ్గేల లక్ష్మన్న , ఈసం జనార్ధన్, జనగం నారాయణ, పడిదల శ్రీను, కుంజా ఎర్రన్న, గంగారం మండల కేంద్రంలో అమరుడు కామ్రేడ్ పెద్ద బూర్క వెంకటన్న సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కొత్తగూడ మండలం మాజీ ఎంపీపీ, ఇర్పా బాబురావు, పూనెం లక్ష్మీనారాయణ,పూనం రామన్న,ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ

భారత విప్లవోద్యమంలో భూమికోసం,భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించి అమరులైనారు అని అందులో భాగమే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి నాయకత్వాన నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం అనేక మంది విప్లవవీర కిశోరాలు ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంలో పురోగమిస్తూ అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈక రవికుమార్,ఈసం కాంతారావు, పెద్ద స్వామి, సమ్మయ్య, నరేష్, తాళ్ల కొమిరెల్లి, మల్లయ్య, జనగం వెంకన్న, మేడ సమ్మక్క, గొగ్గెల లక్ష్మి, గుండగాని జనార్ధన్, సమ్మక్క, మధుకర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని కృషివల్లే 'స్వచ్ఛ' కార్మికులకు వేతనాలు అమలు.

**గుర్తింపు కార్డుల జారీతో 'స్వచ్ఛ' కార్మికులు భరోసా.**
**ఏఐటీయూసీ సిపిఐ పోరాట ఫలితంగానే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు.**
**30 మంది హెల్పర్లకు వేతనాలు వచ్చేంతవరకు ఆందోళన కొనసాగిస్తాం**




భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెత్త సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి 10వేల వేతనాలు చెల్లించాలని, హరితహారం పేరుతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేక రోజులుగా ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనలకు స్పందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి చేసిన కృషితోనే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు అమలయ్యాయి అని స్వచ్ఛ కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ హుస్సేన్ తెలిపారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు కూనంనేని కోరగానే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులతో మాట్లాడి తమకు పదివేల రూపాయల వేతనం గుర్తింపు కార్డులు జారీ అయ్యే విధంగా కృషిచేసారని, మొదటినుండి తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీ సిపిఐ అండగా నిలిచిందని పబ్లిసిటీ కోసం పాకులాడుతున్న వ్యక్తులు, సంఘాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని న్యాయమైన హక్కుల సాధన కోసం, 30మంది హెల్పర్లకు వేతనాలు, గుర్తింపు కార్డుల జారీ కోసం ఏ ఐ టి యు సి లో నాయకత్వంలో ఆందోళనలకు సిద్ధం కావాలని కార్మికులను కోరారు. తమకు వేతనాలు రాటానికి కృషిచేసి, సహకరించిన సిపిఐ, ఏ ఐ టి యు సి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. లిఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, పాషా, నాగేంద్రబాబు, సతీష్, లాలు, నాగేంద్రబాబులి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వరి ధాన్యం ఆరబోయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి రైతులకు అవగాహన కల్పించిన సిఐ హరికృష్ణ



కమలాపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) పంట పొలాలు కోతల సమయానికి రావడంతో రైతులు వరి ధాన్యమును రోడ్లపై ఆరబోయడం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలు గురించి రైతులకు వివరించిన కమలాపూర్ పోలీస్ లు గత సంవత్సరం లో జరిగిన రోడ్ ప్రమాదాల గురించి రైతులకు వివరించారు వరి ధాన్యము ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ఆరబోయాలని రోడ్ల పైకి ధాన్యం తీసుకురావద్దని చెప్పారు హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై ఉప్పల్ మరియు శనిగరం గ్రామాల మధ్య రోడ్లపై ఆరబోసిన వారి ధాన్యాన్ని వెంటనే వడ్లను ఎత్తాలని రాత్రి పూట లైట్ల వెలుతురికి రోడ్లపై అరబోసిన వరి ధాన్యం కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని వడ్లు రోడ్లపై పోయడం ద్వారా ఎవరైనా వాహనదారులు ప్రమాదానికి గురైతే అట్టి రైతుపై కేసులు నమోదు చేయబడతాయని కమలాపూర్ సిఐ హరికృష్ణ హెచ్చరించారు

# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొననున్న జే.ఎం.జే విద్యార్థులు



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే పాఠశాలకు చెందిన విద్యార్థులు 68 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్స్ అండర్ 14 బాయ్స్ మరియు గర్ల్స్ విభాగం లో నవంబర్ 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు కొంపల్లి మరియు మేడ్చల్ లో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలకు పాల్గొన నున్న ఆరుగురు (6) విద్యార్థులు విద్యార్థులు జయ శ్రీ, నవ్య శ్రీ, తబస్సుమ్, వైష్ణవి, అనుశ్రీ మరియు బాయ్స్ లో నిఖిల్ లు పాల్గొంటారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మద్దినేని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.

# చిట్టి పొట్టి సన్న వంగడంతో అధిక దిగుబడి

## రైతులతో క్షేత్రస్థాయి ప్రదర్శన



వెల్గటూర్,నవంబర్ 06(వుదయం విలేఖరి): జీనేక్స్ కంపెనీ చిట్టి పొట్టి సన్నరకం వంగడం రోగాలను తట్టుకొని తక్కువ ఎత్తులో పెరిగి ఎక్కువ దిగుబడి ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, సాయి ఫెర్టిలైజర్ ప్రొప్రైటర్ రంగ వినయ్ లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అనవేని మల్లేశం రైతు వేసిన చిట్టి పొట్టి రకం సన్న వంగడం పంట పొలాన్ని రైతులతో కలిసి కంపెనీ ప్రతినిధులు ఫెర్టిలైజర్ యజమానులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్టి పొట్టి సన్న రకం వంగడం తక్కువ ఎత్తులో పెరిగి రోగాలను తట్టుకొని, గాలి వానలకు పడిపోకుండా అధిక దిగుబడి ఇస్తుందని, రైతులు చిట్టి పొట్టి సన్నగా వంగడం విత్తనం వేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు టీఎస్ ఎం రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణాకర్, శివకుమార్ డిస్ట్రిబ్యూటర్ కృష్ణ సాయి ఫెర్టిలైజర్స్ రంగ వినయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర సర్వే వేగవంతం

జనగామ, నవంబర్06(వుదయం ప్రతినిధి): జనగామ జిల్లా కేంద్రంలో సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఇంటింటి సర్వే కు ప్రజలు సహకరించాలని కోరారు. డివిజన్ స్థాయిలో ఒక అధికారి తో పాటు ఎన్యూమరేటర్ లు ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ఇంట్లో ఒక కుటుంబ సభ్యులు ఉంటే చాలని వారు ఇచ్చిన వివరాలను నమోదు చేస్తారని చెప్పారు.

# ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట నవంబర్ 6(వుదయం) బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీలోని 16వ వార్డు 100ఫీట్ రోడ్ వద్ద జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిఫ్టింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. 16 వార్డు లో 7 బ్లాకు లు 1130 గృహాలు,8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 6 తేదీ నుండి 7వ తేదీ వరకు హౌస్ లిఫ్టింగ్ సర్వే చేస్తారని తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 23 మండల ,మున్సిపాలిటీలు కలిపి మొత్తం 3, 57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల,నియోజకవర్గ,జిల్లా,ప్రత్యేకఅధికారులు,సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఏంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఏంటి సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఏంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఏకరూప దుస్తులకు ఉపాధ్యాయుల చేయూత



ఎండపల్లి,నవంబర్ 6 (వుదయం విలేఖరి): విద్యాబుద్ధులు నేర్పడమే కాదు తమవంతుగా సొంత ఖర్చులతో తమ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించి తమ ఉదారత చాటారు మండలంలోని పాత గూడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాత గూడూరు గ్రామ ప్రాథమిక పాఠశాల కు చెందిన 90 మంది విద్యార్థులకు 27 వేల రూపాయల విలువైన ఏకరూప దుస్తులు (టీ షర్ట్స్) టై, బెల్ట్,) లను బుధ వారం పాఠశాలలో విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులలు విద్యార్థులకు మంచి నడవడిక వైపు తీర్చిదిద్దే నిర్మాతలు గానే కాక సమాజ నిర్మాణానికి బాటలు వేసే మార్గ దర్శకులు గా పలువురు అభివర్ణిస్తున్నారు. తమ సేవా భావంతో మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. ఏకరూప దుస్తుల పంపిణీపై గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింత పండు శేఖర్, ఉపాధ్యాయులు మారం శ్రీనివాస్ కట్ల ఆంజనేయులు, ఎండి చోటే మియా, ఓఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



మెదక్, ( 2024 నవంబర్ 06 వుదయం ప్రతినిధి : నార్సింగి మండలంలోని జప్తి శివనూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో ఆనంద్ ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో ఆనంద్, కాంగ్రెస్ శివునూర్ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా,

మాజీ ఉపసర్పంచ్ రుక్మొద్దీన్ మాట్లాడుతూ... రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320 రూపాయలు, బి గ్రేడ్ ధర 2300 రూపాయలుగా పొందాలని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం అశోక్, గ్రామ సెక్రటరీ రాజు , సిసి సుల్తానా, వివివో లావణ్య, వివో లీడర్ కళ్యాణి, కాంగ్రెస్ నాయకులు చందు యాదవ్, రామదాస్, బి. ఎల్లం, సిద్ధ రాములు, గణేష్, రాజశేఖర్, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# కన్నవారి పేరున సేవ చేయాలనే ఆలోచన రావాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 06(వుదయం ప్రతినిధి)కన్నవారి పేరున పేదవారికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో చిగురు మధుసుధన్‌రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు చిగురు విద్యాసాగర్‌రావు గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్, పశువుల దాహర్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక,స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్‌రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని, ఆయన ఆలోచన స్పూర్తిదాయమకమన్నారు. ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

# ఐరా రియాల్టీ పోషం నర్సిరెడ్డి,వీరారెడ్డి చేతుల మీదుగా భద్రావతి భావనారుషి దేవాలయ ప్రతిష్ట కరపత్రిక ఆవిష్కరణ



మెళ్ళచెరువు /హుజూర్నగర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ సహిత బద్రావతి భావనాఋషి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను ఐరా రియాల్టీ పోశం.నర్సిరెడ్డి, వీరారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించటం జరిగింది. పోశం.నర్సిరెడ్డి మాట్లాడుతూ పద్మశాలీలందరూ ఐకమత్యంతో గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో నవంబర్ 18 వ తారీఖున జరిగే ద్వార పాలకుల, పులివాహన, కీర్తిధ్వజ ప్రతి స్టాపనలు, విమాన కలశ స్థాపనలు మరియు పంచాయతన పూర్వక చండీయాగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు యస్.రంగారావు, మేళ్లచెరువు మండల అధ్యక్షులు మిట్టకోలు.సాయికుమార్, మేళ్లచెరువు గ్రామ అధ్యక్షులు అవ్వారు.రాజు యలగందుల.మదు, చిలుకూరు.శివ,పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 6.
బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్ %e% నందిని దంపతుల పుత్రుడు నయన్ మహాదేవ్ ల మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరైన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి,

యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుశ్యంత్ రెడ్డి, రావుల సతీష్, తడిగొప్పుల రణదీశ్, ఎస్.కె ఇర్ఫాన్, చింతం విజయరాణి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర అశోక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



కుత్బుల్లాపూర్, నవంబర్ 6,(వుదయం ప్రతినిధి ),అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్ ను జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు.

అశోక్ ను పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, సమగ్ర సర్వేలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ .



యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 6 వుదయం ప్రతినిధి : స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యామ్ సుందర్, ఎంపీఓ, రాజపేట మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ బృందం బుధవారం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. దూది వెంకటాపూర్ లో ధాన్యము కొనుగోలు కేంద్రము( పి పి సి) ను సందర్శించి తనిఖీ చేసినారు. రాజపేట మండలం లోని నేమిల, పారుపల్లి బొందుగుల, జాల, న్యూ జాల, సింగారం, పాము కుంట, కుర్రారం గ్రామపంచాయతీలలో సందర్శించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలించి ఎనిమరేటర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఉదయం పూట పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్నం ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలించిన ఆర్డిఓ

మెదక్, ( 2024 నవంబర్ 06 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మెదక్ జిల్లా ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు.

వర్షం వస్తే ధాన్యం తడవకుండా టాపర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్డీవో తో పాటు మండల ఎమ్మార్వో రజని కుమారి, ఆర్ ఐ, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే ప్రారంభించిన ఎంపీ చామల

భువనగిరి, నవంబర్06(వుదయం ప్రతినిధి): యాదాద్రి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల సర్వేను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామెల్, వేముల విరేశంతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టిందని ఎంపీ అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన కులగనన.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అమలుకు శ్రీకారం.**
**నిజాయితీగా వివరాలు ఇవ్వండి ప్రభుత్వానికి సహకరించండి: వేముల సాంబయ్య గౌడ్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 6.నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో బీసీ కుల గణన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని బీసీ, కుల గణన నిర్వహించి ఆయా కులాలకు సరిపడే విధంగా నిధులు కేటాయించాలనీ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఈ రోజు నుండి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు నిజాయితీగా వారి వారి వివరాలను సర్వే కోసం వచ్చే అధికారులకు తెలియజేయాలని ఇందులో ఏ రాజకీయ జోక్యం లేదని ప్రజలు అధికారులకు సహకరించడం ద్వారా సర్వే సకాలంలో పూర్తి కావడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని పథకాల అమలుకు ప్రభుత్వానికి సులభతరం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్యారాణి, సర్వే అధికారి ఆర్పి కక్కర్ల దేవమని ఇంటి యజమాని వార్డ్ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే కొనసాగుతుంది



మెదక్, ( 2024 నవంబర్ 06 వుదయం ప్రతినిధి : బుధవారం మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం గ్రామంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు అద నపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ ముసాదిక్, డి ఎల్ పి ఓ సాయిబాబా సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ కు అభినందనలు వెల్లువ





నిజాంసాగర్, అక్టోబర్ 06 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకోటి మనోజ్ కుమార్ పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ పెద్దలతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు సైతం తమ అభినందనలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని అచ్చంపేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్ ను కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గోర్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ దుర్గయ్య రమేష్ వినోద్ గౌడ్ శంకర్ కే హనుమంతు జే దుర్గయ్య పి సంతోష్ కె పరమేశ్వర్ బ్లూ సైతం మనోజ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ యువ నాయకులు గజ్జల కిరణ్ కుమార్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక అభినందించిన ప్రిన్సిపాల్ జారికొటే బాబు రావు



ముధోల్, నవంబర్6 (వుదయం ప్రతినిధి)ఆదిలాబాద్ లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి అండర్ –14 బాలుర విభాగంలో జోనల్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాసర శ్రీ నాగభూషణ పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీనివాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు తెలిపారు. ఈ రోజు నుంచి యాద్రాద్రి భువనగిరి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు బాబురావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీనివాస్ ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి



మెదక్, ( 2024 నవంబర్ 06 వుదయం ప్రతినిధి : బుధవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట్ లోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్ తో కలిసి సందర్శించిన కొనుగోలు సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, టేక్మాల్ తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

- సంక్షేమ ఫలాల కోసమే సమగ్ర సర్వే
- సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్



ధర్మపురి నవంబర్ 6 (వుదయం విలేఖరి): సమగ్ర కుల గణన సర్వే తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అని,ప్రజా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించడానికే సమగ్ర కులగణన సర్వే నిర్వహి స్తుందని, ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరిం చాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధ వారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న సమగ్ర కుల గణన సర్వేను ధర్మ పురి పట్టణంలో స్థానిక ప్రజాప్రతి నిధుల తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించడానికి తెలంగా ణ రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుం బానికి సంబందించి వివరాలు నమోదు చేస్తుందని, ప్రతి ఒక్క కుటుంబం తమ వివరాలను తమ ఇంటికి వచ్చే సర్వే అధికారులకు సహకరించి ఖచ్చితమైన వివరాలు అందించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు. రామన్న,తహశీల్దార్ కృష్ణ చైతన్య, కౌన్సిలర్లు,నాయకులు సంఘ నభట్ల దినేష్,చిలుముల లక్ష్మణ్,పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల ద్వారా జరుగుతున్న వివిధ మోసాలపై అవగాహన.



కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సైబర్ జాగృత దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మొదటి బుధవారం సీనియర్ సిటిజన్ అవేర్నెస్ డే ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సైబర్ నేరాల ద్వారా జరుగుతున్న వివిధ మోసాలను ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ టౌన్ సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని అన్నారు. మన బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని, తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం ,మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్ లో ఉద్యోగాల కోసం వెతకడం,ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం,మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ పేరుతో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని, ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నాయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల విద్యార్థులు మరియు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల పై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినులకు సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామాలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు.

లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి.

కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి.అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు. లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు. .అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.ఈజీ రిటర్న్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు. పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయువద్దు.మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవద్దు.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి. లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలన్నారు.

# చిరబోయిన అజేందర్ కుటుంబానికి అండగా నిలిచిన సబ్బండ వర్గాలు

చెన్నరావుపేట నవంబర్06(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామంలోని ఉద్యోగ-వ్యాపార వ్యవసాయదారులు 41651 రూపాయలను మెపా (ముదిరాజ్ ఎంప్లాయ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) 24,518 - బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు 12610, భీమండి ఫ్రెండ్స్ 25000, భవన నిర్మాణ కార్మికులు 2200 రూపాయలను సబ్బండ వర్గాలు కలిసి రాజేందర్ కుమార్తె అంజలి కి పోస్ట్ డిపాజిట్లో లక్ష రూపాయలు జమ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి గ్రామస్తుడు మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అజెందర్ మరణించడం చాలా బాధాకరమని,చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే అజేందర్ మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందారు, వారి కుటుంబ సభ్యులకు మిత్రులు గ్రామస్తులు కులస్తులు అందరూ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు, కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆజేందర్ చనిపోవడం చాలా దుస్థికరమని అన్నారు, వారి పిల్లలకు విద్య పరంగా పూర్తిస్థాయి సహకారం ఫౌండేషన్ అందిస్తుందని తెలియజేశారు.భీమండి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మెరుగు కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కష్టాలను అనుభవిస్తూ బతుకుదెరువు కోసం 20 సంవత్సరాలు భీమండి లో కూలి పని చేశామని, మా తోటి మిత్రుడు చనిపోవడం చాలా దురదృష్టకరమని బాధాకరమని ఆవేదన చెందారు.మేస్త్రి సంఘం మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లేబర్ కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూసుకుంటామని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి చిరుత వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లల చదువుకు మెపా బాధ్యత వహిస్తుందని అన్నారు. అనంతరం అజెందర్ భార్య శ్రావణి మాట్లాడుతూ మా కుటుంబానికి సహకారం అందించిన సబ్బండ వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా కుటుంబ సభ్యులు దాతలు అందరు కలిసి అజేందర్ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మరియు గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు కొండ్రెడ్డి సాంబ రెడ్డి,రుద్రరాజు, పోగుల అశోక్,కాసాని రవి,కుక్కల రవి,పులి రాజ్ కుమార్,మెపా రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు,చిరుత వెంకటేశ్వర్లు,దుండి అశోక్, బీవండి మిత్రులు మెరుగు కుమారస్వామి,అందె సత్యం,యాదగిరి,రవి అనిల్,రాజు గ్రామ కులస్తులు
చిరబోయిన భిక్షపతి
చిరబోయిన యాకయ్య
చెలుకలపెల్లి పెద్ద వీరస్వామి
చెలుకలపెల్లి చిన్న వీరాస్వామి
ఈర్ల పెద్ద రమేష్,పులి రాజ్ కుమార్ ,పులి చేరాలు,ఈర్ల వీరాస్వామి,చెలుకలపెల్లి ఐలుమాళ్ళు,ఐలుమల్లు,
బండారి ఐలుమల్లు

# నుతన అద్దె భవనంలో పెద్దవంగర పోలీస్ స్టేషన్ .ప్రారంభించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



పెద్దవంగర, నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని నూతన అద్దె భవనంలో పెద్దవంగర పోలీస్ స్టేషన్ ను బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నరు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీశారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు, ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉండాలని, పోలీస్ శాఖ ప్రతిష్ట పెరిగేలా హుందాగా వ్యవహరించాలన్నారు. పోలీసు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించి, ప్రాథమిక విచారణ వేగవంతం చేసి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి, గుడుంబా, మద్యం అక్రమ రవాణా, గుట్కా ఇసుక, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించి, ఎస్పీ చేతుల మీదుగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిశోర్, సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్సై క్రాంతి కిరణ్, ఎస్సై లు రాజు, ఉపేందర్, సురేష్, ఏఎస్సై లు విజయ రాజు, లక్ష్మీ రంగయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక



కాసిపేట నవంబర్ 6 (వుదయం విలేకరి,) కాసిపేట మండలంలోని లంబాడి తండ కే గ్రామంలో సేవాలాల్ సేన గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుగ్లోత్ మల్లేష్ నాయక్ అధ్యక్షతన గ్రామ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజిమెరా తిరుపతి నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజనంద్ నాయక్ పాల్గొని గ్రామ కమిటి నీ ఎన్నుకున్నారు. సేవాలాల్ సేన గ్రామ కమిటీ అధ్యక్షులు గా భాదవత్ రాజు నాయక్ గ్రామ ప్రధాన కార్యదర్శి గా భూక్యా శ్రీనివాస్ నాయక్ , కార్యనిర్వాహక అధ్యక్షుడు గా బోడ భీమా నాయక్ , ఉపాధ్యక్షులుగా అజ్మీర రమేష్ నాయక్ , బాధావత్ నాగేష్ నాయక్ ,గౌరవ అధ్యక్షులు భూక్యా హరిచంద్ నాయక్ ,భూక్యా రమేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ గణిరం నాయక్. జైపాల్ నాయక్ గ్రామ యువకులు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సహకరించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి జిల్లా:నవంబర్ 6 వుదయం, ప్రతినిధిపెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృత పర్యటన చేపట్టి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు పూర్తి వివరాలతో సహకరించాలని సూచించారు. ఈ సర్వే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలో కీలకమని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు వివరాలు అందించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నవంబర్ 6 నుండి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి, ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందుండాలని కలెక్టర్ ప్రోత్సహించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మార్గదర్శకాలు

పర్యటనలో భాగంగా కలెక్టర్, పెగడపల్లి మరియు శ్రీరాంపూర్ మండలాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, తేమ శాతాన్ని నిర్దేశిత ప్రమాణంలో ఉంచి, ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచనలు జారీ చేశారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ తో పాటు డి.సి.ఓ. శ్రీ,మాల, తహసీల్దార్ ఎండి వకిల్, ఎంపీడీవో, కలికోట రామ్మోహన్ చారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి

**-ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్**



పెద్దవంగ, నవంబర్ 6 (వుదయం ప్రతినిధించారు):పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. 'కౌన్సిల్ ఆఫ్ గ్రీన్ రెవల్యూషన్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో 'యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు ఎంతో కీలకమని చెప్పారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నగేష్, శంకర్ మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలోని మర్రి చెట్టును మదర్ ట్రీ గా ప్రకటించి,

విద్యార్థులచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతకు వచ్చిన గిరిక తాటి చెట్లు



జన్నారం,నవంబర్ 6(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని బాధంపెల్లి గ్రామంలో పెంచిన గిరిక తాటి చెట్లు కల్లు గీతకు వచ్చాయి. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మాదాడి పూర్ణచందర్ రావు 2020లో ఆ గ్రామంలోని గౌడ కులస్తుల కొరకు ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ నుండి 600 గిరిక తాటి చెట్లను తెప్పించి ఉచితంగా అందజేశారు. ఇప్పుడు అవి పెరిగి గీతకు సిద్ధం కావడంతో మంగళవారం నుండి గీతా కార్మికులు కల్లు గీయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతా కార్మికులు మాట్లాడుతూ ఎలాంటి కాలాన్ని అయినా తట్టుకునే గిరిక తాటి చెట్ల కల్లులో ఔషధ గుణాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ చెట్లు ఉచితంగా అందించిన కాంట్రాక్టర్ పూర్ణచందర్ రావు కు బాదంపల్లి గౌడ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి మహేందర్



ముధోల్, నవంబర్ 6, (వుదయం ప్రతినిధి) ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో, పిడి శ్రీనివాస్ తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో బుధవారం అండర్ 14 బాలుర కబడ్డీ జోనల్ సెలక్షన్లలో మహేందర్ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 7 వ తేదీ నుండి యాదాద్రి భువనగిరి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు పేర్కొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే

ముధోల్, నవంబర్ 6,(వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ముధోల్ ఆధ్వర్యంలో గురువారం ముధోల్ మండలంలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంబిస్తున్నారని ప్రాథమిక వ్యవసాయ సంఘ అధ్యక్షులు తీగల వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రువ్వి, బ్రాహ్మణగావ్, ఆష్ట గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని, పిఏసీఎస్ సంఘ ఉపాధ్యక్షులు, సంఘ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సోదరులు, సకాలంలో హాజరై కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.

# ఉచిత చేపపిల్లలు పంపిణీ.



బెజ్జూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) బెజ్జూర్ మండల కేంద్రంలోని గోల్లబాయ్ చెరువులో బుధవారం మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు ఫిషరీష్ ఫీల్డ్ ఆపిసర్ మధుకర్,నరేష్,రామ్ రాజ్,గ్రామ పంచాయితీ కార్యదర్శి తుకారం,గంగపుత్ర సంఘం అధ్యక్షులు సూర్ల ఇస్తారి,కుల సంఘం సభ్యులు గుమ్ముల బాలయ్య,పాకాల బిచ్చయ్య,గాండ్ల వాగయ్యా,గుమ్ముల శ్రీనివాస్,గాండ్ల మల్లేష్,మంచెర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఉపాధ్యక్షుడు గురువా రెడ్డి కి సన్మానం



ఎండపల్లి నవంబర్ 6 (వుదయం విలేఖరి): తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన కొండాపూర్ గ్రామానికి చెందిన శస్త్ర చికిత్స వైద్య నిపుణులు గురువారెడ్డిని బుధవారం జగిత్యాల లలో కొండాపూర్ గ్రామానికి చెందిన నేతకానికుల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల లక్ష్మణ్, జాడి దేవేందర్ దుర్గం సురేష్ దుర్గం నరేష్ దుర్గం సాయి మధు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే అత్యాచార నిందితుల అరెస్ట్

జూబ్లీహిల్స్, నవంబర్06(వుదయం ప్రతినిధి): సోమవారం సాయంత్రం బట్టలు ఉతకడానికని తీసుకెళ్లిన మహిళ పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు రాత్రి గచ్చిబౌలి బయో డైవర్సిటీ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కాగా ముగ్గురు నిందితులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు.



# బిజినెస్



## విదేశాల నుంచి ఈజీగా యూపీఐ ద్వారా డబ్బులు పంపొచ్చు




యూపీఐల ద్వారా చెల్లింపులు ఒకప్పుడు అమెరికా, రష్యా, జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో మాత్రమే ఉండేవి. కానీ పెద్ద నోట్ల రద్దు, కరోనా పరిస్థితుల నేపథ్యంలో యూపీఐల వినియోగం ఏటేటా పెరుగుతోంది. ఆన్‌డ్రాయిడ్ ఫోన్ ఉన్న అందరూ చెల్లింపులను ఎక్కువగా యూపీఐల ద్వారాచే జరుపుతున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ని అభివృద్ధి చేసింది. మొబైల్ పరికరాల ద్వారా పర్సనల్ ఖాతాలు, బ్యాంకులు మరియు వ్యాపారి ఖాతాల మధ్య నిజ-సమయ బదిలీలను యూపీఐ అనుమతిస్తుంది. ఇది ఆన్‌లైన్ చెల్లింపులను సౌకర్యవంతంగా, సులభతరం చేస్తూ తక్షణం బ్యాంక్-టు-బ్యాంక్ చెల్లింపులను కూడా సులభతరం చేస్తుంది. ఇది భారతదేశంలో అత్యంత ప్రాధాన్య చెల్లింపు వ్యవస్థ. ఎన్‌పీసీఐ ప్రకారం రోజుకు యూపీఐ లావాదేవీ పరిమితి రూ.1 లక్ష. అయితే, క్యాపిటల్ మార్కెట్‌లు, బీమా, వసూళ్లు మరియు విదేశీ ఇన్‌వర్డ్ రెమిటెన్స్‌లకు సంబంధించిన లావాదేవీలకు పరిమితి రూ.2 లక్షలు. పన్ను చెల్లింపులు విద్యా సంస్థలు మరియు ఆసుపత్రులకు చెల్లింపులు, ఐపీవోఎం చెల్లింపులు, ఆర్‌బీఐ రిటైల్ డైరెక్ట్ పథకాల చెల్లింపు గరిష్ఠంగా రోజువారీ బదిలీ పరిమితి రూ.25 వేల నుంచి రూ.1 లక్ష మధ్య బ్యాంకు నుండి బ్యాంకుకు మారవచ్చు . కొన్ని బ్యాంకులు కూడా రోజుకు బదులుగా వారానికి లేదా నెలకు యూపీఐ బదిలీ పరిమితులను సెట్ చేశాయి. ఇక విదేశీల నుంచి భారతీయులకు యూపీఐ ద్వారా చెల్లింపుల కూడా ఇప్పుడు పెరియాయి. మొదట తక్కువగా అనుమతి ఇచ్చారు. ఎన్‌ఆర్‌ఈ/ఎన్‌ఆర్‌ఓ ఖాతాలు ఉన్న ఎన్‌ఆర్‌ఐలు ఇప్పుడు యూపీఐ ద్వారా రోజుకు రూ.లక్ష బదిలీ చేసే అవకాశాన్ని ఎన్‌పీసీఐ కల్పించింది. దీనికోసం వినియోగదారులు బ్యాంకు అకౌంట్‌కు లింకై ఉన్న ఇంటర్నేషనల్ ఫోన్ నంబర్‌తో ఏదైనా యూపీఐని ఎనబుల్డ్ యాప్‌లో లాగిన్ చేసుకోవాలి. అమెరికా, కెనడా, యూకే, యూఏఈ సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉన్న వారికి ఇది అందుబాటులో ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఐడీబీఐ, యాక్సిస్, డీబీఎస్ వంటి బ్యాంకుల్లో ఖాతాలున్న వారు ఈ సేవలను వాడుకోవచ్చు.



## పసిడి ప్రియులకు షాక్..!

గత కొన్ని నెలలుగా దేశంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా దీపావళి పండగతో పాటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో.. గత రెండు వారాలుగా గోల్డ్ రేట్స్ పెరుగుతూ వచ్చాయి.దాంతో ఇప్పటికే ఆల్ టైమ్ గరిష్టాలకు ధరలు చేరుకున్నాయి. రెండు రోజులు స్థిరంగా ఉండి నిన్న ధరలు తగ్గాయని పసిడి ప్రియులు సంతోషించేలోపే మరలా గోల్డ్ షాక్ ఇచ్చింది. నేడు 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడిపై రూ.100.. 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (నవంబర్ 6) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,650గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.80,350గా ఉంది. మరోవైపు వెండి ధరలు మాత్రం కాస్త ఊరటనిస్తున్నాయి. వరుసగా మూడు రోజులు స్థిరంగా ఉన్న వెండి.. నిన్న తగ్గింది. నేడు మరలా స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండి ధర రూ.96,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి లక్ష ఐదు వేలుగా నమోదైంది. ఇటీవలి రోజుల్లో లక్ష పన్నెండు వేలకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. అత్యల్పంగా బెంగళూరు, ముంబైలలో 96 వేలుగా ఉంది.



## రాయల్ ఎన్‌ఫీల్డ్ విద్యుత్ బైక్ సీ6

ఐషర్ మోటార్స్ అనుబంధ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' బ్రాండ్ పేరిట విద్యుత్ బైక్‌ల విభాగంలోకి అడుగుపెట్టింది. ఇందులో తొలి మోడల్ సీ6ను ఆవిష్కరించింది. 2026 ప్రారంభంలో ఈ బైక్‌లు విపణిలోకి విడుదలవుతాయని బైక్ ఆవిష్కరణ సందర్భంగా ఐషర్ మోటార్స్ ఎండీ, సీఈఓ సిద్ధార్థ లాల్ ఇక్కడ వెల్లడించారు. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 బైక్‌ల విక్రయాల కోసం ఐరోపా, అమెరికా, బ్యాంకాక్, బ్రెజిల్ మార్కెట్లపై ఎక్కువగా దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య స్థాయి బైక్‌ల విభాగంలో అంతర్జాతీయ లీడర్‌గా ఉన్న తమ సంస్థ, విద్యుత్ ద్విచక్ర వాహనాల్లోనూ అవకాశాలను దక్కించుకోవాలనుకుంటోందని పేర్కొన్నారు. విద్యుత్ బైక్‌లను భారత్‌లో (చెన్నై ప్లాంట్) తయారు చేస్తామని రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి.గోవిందరాజన్ వెల్లడించారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 లక్షల బైక్‌లను ఉత్పత్తి చేయగలమని తెలిపారు. మన దేశంలో విద్యుత్ వాహనాల విపణి నెమ్మదిగా వృద్ధి చెందుతోందని, వీటి విక్రయాల్లో.. రాయితీలు చెప్పుకోదగ్గ పాత్ర పోషిస్తున్నాయన్నారు. సీ6 విద్యుత్ బైక్ ధర, ఫీచర్లు తదితర వివరాలను సంస్థ వెల్లడించాల్సి ఉంది. ఈ ఏడాది అక్టోబరులో రాయల్ ఎన్‌ఫీల్డ్ మొత్తం 1,10,574 బైక్‌లను (2023 ఇదే నెలతో పోలిస్తే 31% వృద్ధి) విక్రయించింది. అంతర్జాతీయ విక్రయాలు 3,477 నుంచి 8,688కి పెరిగాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు దేశ వ్యాప్తంగా 2,100 విక్రయశాలలు, అంతర్జాతీయంగా 60 దేశాల్లో సుమారు 850 స్టోర్లు ఉన్నాయి.

## నోయెల్ టాటా ఎంట్రీతో 13 ఏళ్ల తర్వాత మారిన టాటా కుటుంబ నియమాలు




టాటా ఫ్యామిలీ రూల్స్‌లో పెద్ద మార్పు వచ్చింది. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ బోర్డులో రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా చేరారు. టాటా కుటుంబ నిబంధనల ప్రకారం.. నోయెల్ టాటా టాటా సన్స్ బోర్డులో చేరలేరు. ఎందుకంటే, 2022 సంవత్సరంలో రతన్ టాటా నేతృత్వంలోని టాటా గ్రూప్ ఒక నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారం, టాటా ట్రస్ట్, టాటా సన్స్ ఛైర్మన్‌లు ఒకే వ్యక్తి కాకూడదు. కానీ నోయెల్ టాటా కోసం ఈ నియమం మార్చబడింది. మొదటిసారిగా అదే వ్యక్తి టాటా ట్రస్ట్, టాటా సన్స్‌లో చోటు సంపాదించాడు. నోయెల్ టాటా టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌ల నామినేటెడ్ సభ్యునిగా నియమితులయ్యారు. దీపావళికి ముందు జరిగిన టాటా సన్స్ వర్చువల్ సమావేశంలో ఈ మేరకు ఆన్‌లైన్ తీర్మానం ఆమోదించబడింది. 2011 తర్వాత 13 సంవత్సరాలలో టాటా కుటుంబంలోని ఒక సభ్యుడు టాటా ట్రస్ట్, టాటా సన్స్ రెండింటి బోర్డులలో చేరడం ఇదే మొదటిసారి. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కు 66శాతం వాటా ఉంది. నోయెల్ టాటా చేరికతో టాటా ట్రస్ట్‌లు ఇప్పుడు టాటా సన్స్ బోర్డులో టీవీఎస్ ఛైర్మన్ ఎమెరిటస్ వేణు శ్రీనివాసన్, మాజీ రక్షణ మంత్రిత్వ శాఖ బ్యూరోక్రాట్ విజయ్ సింగ్‌లతో పాటు ముగ్గురు నామినీ డైరెక్టర్లను కలిగి ఉన్నారు. నోయెల్ టాటా, సింగ్, శ్రీనివాసన్, మెహ్లీ మిస్త్రీ ప్రస్తుతం టాటా ట్రస్ట్‌లను పరిపాలించే ఎగ్జిక్యూటివ్ కమిటీగా ఉన్నారు. అయితే ఈ విషయంలో టాటా సన్స్ ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం.. ట్రస్ట్ బోర్డులోని డైరెక్టర్లలో మూడింట ఒక వంతు మందిని నామినేట్ చేయవచ్చు.

## రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్స్

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సంబంధించిన 30 షేర్ల సెన్సెక్స్ విలువ నిన్నటి రోజు ముగింపుతో పోలిస్తే.. 295 పాయింట్ల పెరుగుదలతో 79771 స్థాయి వద్ద ప్రారంభమైంది. అదే సమయంలో, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా 24308.75 స్థాయి వద్ద భారీ పెరుగుదలతో ట్రేడింగ్ ప్రారంభించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల కారణంగా గ్లోబల్ మార్కెట్ బూమ్ ప్రభావం భారత మార్కెట్ పై కూడా కనిపిస్తోంది. బిఎస్ఇ సెన్సెక్స్ మంగళవారం ముగింపు స్థాయి 79,476.63 నుండి 295 పాయింట్లు పెరిగి 79,771.82 వద్ద ప్రారంభమైంది. ఐకమరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా మంగళవారం 24,213.30 వద్ద ముగియగా.. నేడు 24,308.75 వద్ద ప్రారంభమైంది. మార్కెట్‌లో ఈ పెరుగుదల ప్రభావం ప్రీ-ఓపెనింగ్ సెషన్‌లో కూడా కనిపించింది. ఉదయం 9.15 గంటలకు స్టాక్ మార్కెట్ ప్రారంభమైనప్పుడు, 30 బిఎస్ఇ లార్జ్‌క్యాప్ స్టాక్‌లలో 22 బలమైన లాభాలను చవిచూశాయి. 8 షేర్ల నష్టాలలో ప్రారంభమయ్యాయి. అమెరికాలో జరిగే ఏ విషయమైనా సరే.. ఎన్నికలపైనా లేదా అమెరికా ఫెడ్ నిర్ణయాల గురించి అయినా భారతీయ





మార్కెట్‌పై కూడా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు మార్కెట్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఎన్నికల ఫలితాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే, భారత స్టాక్ మార్కెట్‌లో ర్యాలీని చూడవచ్చని గ్లోబల్ బ్రోకరేజ్‌లు ఇప్పటికే అంచనా వేస్తున్నాయి. ఎన్నికల ఫలితాల్లో కూడా ఇలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆధిక్యత కారణంగా, స్టాక్ మార్కెట్ కూడా బలంగా ప్రారంభమైంది. చుడాలిమరి అమెరికా ఎన్నికల ఫలితాలు ఏవిధంగా భారతీయ స్టాక్ మార్కెట్స్ పై ప్రభావం చూపుతాయో.

## హిందుస్థాన్ జింక్‌లో వాటా

### విక్రయానికి కేంద్రం రెడీ..



వేదాంతా గ్రూపునకు చెందిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో కేంద్ర ప్రభుత్వం 2.5 శాతం వాటాను విక్రయించనుంది. ఒక్కో షేరుకు రూ.505 ఫ్లోర్ ప్రైస్‌గా నిర్ణయించింది. ఈ విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు ప్రభుత్వానికి సమకూరనున్నాయి. రెండ్రోజుల పాటు ఆఫర్ ఫర్ సేల్ జరగనుంది. బుధవారం ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు, గురువారం రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనొచ్చని దీపమ్ కార్యదర్శి తుహిన్ కాంత్ పాండే ఎక్స్‌లో వెల్లడించారు. మంగళవారం హిందుస్థాన్ జింక్ షేర్లు 2.99 శాతం లాభపడి రూ.559.45 వద్ద ముగిశాయి. ముగింపు ధరతో పోలిస్తే 9.7 శాతం డిస్కౌంట్‌కే ఫ్లోర్ ప్రైస్ నిర్ణయించడం గమనార్హం. 2002 వరకు ప్రభుత్వ యాజమాన్యంలోనే హిందుస్థాన్ జింక్ ఉంది. 2002 ఏప్రిల్‌లో 26 శాతం వాటాను ప్రభుత్వం వేదాంత అనుబంధ సంస్థ స్టెర్‌లైట్ ఆపర్చునిటీస్ అండ్ వెంచర్స్‌కు రూ.445 కోట్లకు విక్రయించింది. తదుపరి మార్కెట్ నుంచి 20 శాతం వాటాను, మరో 18.92 శాతం వాటాను ప్రభుత్వం నుంచి 2003 నవంబరులో వేదాంతా గ్రూప్ కొనుగోలు చేయడం ద్వారా తన మొత్తం వాటాను 64.92 శాతానికి పెంచుకుని, యాజమాన్య నియంత్రణాధికారం సాధించింది. హిందుస్థాన్ జింక్‌కు ప్రస్తుతం అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా లిమిటెడ్ ప్రమోటరుగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వానికి 29.5 శాతం వాటా ఉంది.

## డాక్టర్ రెడ్డీస్ ఆదాయాల్లో 17% వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదాయం పెరిగినా, లాభం తగ్గిందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ప్రకటించింది. ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ సంస్థ రూ.8,016 కోట్ల ఆదాయంపై రూ.1,255 కోట్ల పన్ను తర్వాత లాభం నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.6,880 కోట్లు, పన్ను తర్వాత లాభం రూ.1482 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఈసారి ఆదాయం 17% పెరిగినా, పన్ను తర్వాత లాభం 15% తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థానికి ఈ సంస్థ రూ.15,688 కోట్ల ఆదాయాన్ని, రూ.2,647 కోట్ల పన్ను తర్వాత లాభాన్ని ఆర్జించింది. ఈపీఎస్ రూ.31.73 గా నమోదైంది.ప్రాంతాల వారీగా: సమీక్షా త్రైమాసికంలో ఉత్తర అమెరికా ఆదాయాలు 17%, ఐరోపా ఆదాయాలు 9% పెరిగాయి. జర్మనీ, యూకే, ఇతర ఐరోపా దేశాల్లో ఆకర్షణీయ వృద్ధి కనిపించింది. మనదేశంతో పాటు రష్యా ఆదాయాలూ 18% పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్లలో 20% వృద్ధి నమోదైంది. నాన్-కరెంట్ ఆస్తులపై ఇంపెయిర్‌మెంట్ ఛార్జి, వన్ టైమ్ ట్యాక్స్ ఖర్చు వల్ల లాభాలు తగ్గినట్లు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వివరించింది. రూ.1890 కోట్ల నగదు నిల్వలు: కంపెనీ చేతిలో ప్రస్తుతం రూ.1890 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఫ్రీ-క్యాష్ ఫ్లో రూ.2,000 కోట్లు ఉన్నట్లు డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. డెట్-టు-ఈక్విటీ నిష్పత్తి 0.06% కాగా, ఆర్ఓసీఈ (రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్) 28.5% (యాన్యువలైజ్డ్) ఉంది.

ఈ రెండో త్రైమాసికంలో రూ.740 కోట్ల మూలధన వ్యయం నమోదైనట్లు కంపెనీ వివరించింది.

# జాతీయం – అంతర్జాతీయం

## వక్ఫ్ జెపిసి చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు



న్యూఢిల్లీ : వక్ఫ్ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) చైర్మన్, బిజెపి ఎంపి జగదాంబికా పాల్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ జెపిసిలోని ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. స్పీకర్‌ను కలిసి మాట్లాడిన తర్వాత ఆప్ ఎంపి సంజరు సింగ్, తృణమూల్ ఎంపి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె ఎంపి ఎ.రాజా విలేకర్లతో మాట్లాడారు. తాము చెప్పినదంతా స్పీకర్ చాలా ఓపికగా విన్నారని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. తాము చెప్పిన అంశాలను స్పీకర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చినందున జెపిసి సమావేశాలకు తాము హాజరవుతూనే వుంటామని వారు చెప్పారు. తమతోపాటు కాంగ్రెస్ సభ్యులు మహ్మద్ జావేద్, ఇమ్రాన్ మసూద్, ఎఐఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసి సంతకాలు చేసిన సంయుక్త మెమోరాండాన్ని ఎంపీలు స్పీకర్‌కు అందజేశారు. సభ్యులను సంప్రదించకుండానే సమావేశాల తేదీలను నిర్ణయిస్తారని, సాక్షుల సాక్ష్యాధారాలను పరిశీలించేందుకు తమకు అసలు సమయం ఇవ్వడం లేదని వారు చెప్పారు. తమను పూర్తిగా పక్కకుబెడుతున్నందున ప్యానెల్ నుండి తాము దూరమవుతున్నామని చెప్పారు. ఛైర్మన్ పక్షపాత, ఏకపక్ష ధోరణి నేపథ్యంలో%% అనేక అంశాలపై ప్రతిపక్ష సభ్యులు తరచుగా నిరసనలు వ్యక్తం చేయడంతో కమిటీ సమావేశాలు వాడిగా వేడిగా, గందరగోళంగా తయారవుతున్నాయి.



## హింసను ప్రేరేపించే వ్యక్తులకు అక్కడ స్థానం లేదు

భారత్–కెనడా మధ్య దౌత్య సంబంధాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోన్న తరుణంలో అక్కడి హిందూ ఆలయంపై దాడి జరిగింది. దీనిపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. "దేశవ్యాప్తంగా దక్షిణాసియా కమ్యూనిటీల్లో మనం చూసిన హింసాత్మక ఘటన గురించి ఓ విషయం స్పష్టం చేయదల్చుకున్నాను. కెనడాలో హిందూ, సిక్కు సమాజంలో హింసను ప్రేరేపించే, విభజనను సృష్టించే వ్యక్తులకు తావు ఉండదు" అని వెల్లడించారు. అయితే బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై జరిగిన దాడి గురించి మాత్రం ప్రస్తావించలేదు. ఈ దాడి గురించి ఇంతకుముందు కూడా ట్రూడో స్పందించారు. తమ దేశంలో అన్ని మతాలను పాటించే వారి హక్కులను కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ.. కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.

### అమెరికా ఎన్నికల్లో రష్యా జోక్యం.. పోలింగ్ కేంద్రాలకు బాంబు బెదిరింపులు

అమెరికాలో ఓ వైపు అధ్యక్ష ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా.. మరోవైపు జార్జియా రాష్ట్రంలోని పలు పోలింగ్ కేంద్రాలకు బాంబు బెదిరింపులు వచ్చాయనే వార్తలతో కలకలం రేగింది. దీనితో ముడిపడిన కీలక వివరాలను జార్జియా రాష్ట్ర సెక్రెటరీ ఆఫ్ స్టేట్ రాఫెన్ స్పెర్జర్ మీడియాకు వెల్లడించారు. జార్జియాలోని పలు కౌంటీల పరిధిలో ఉన్న దాదాపు 7 పోలింగ్ బ్లాక్‌లకు బాంబు బెదిరింపులు వచ్చాయని ఆయన తెలిపారు. ఆ బెదిరింపు సందేశాలన్నీ రష్యా నుంచి వచ్చాయని తేలిందని.. అయితే అవన్నీ ఫేక్ అని దర్యాప్తులో వెల్లడైందన్నారు. అమెరికా ఎన్నికల వ్యవస్థకు అంతరాయం కలిగించి ఆనందపడాలనే సైకోయిజం ఈ ఆకతాయి వార్నింగ్‌లో స్పష్టంగా కనిపించిందని రాఫెన్ స్పెర్జర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా, కచ్చితత్వంతో జరగాలని రష్యా కోరుకోవడం లేదు. అగ్రరాజ్యంలో ఈ టైంలో ఏదైనా అలజడి చెలరేగితే.. దాన్ని చూసి రష్యా ఆనందిస్తుంది'' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అంశంపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ సీరియస్‌గా దర్యాప్తు చేస్తోందన్నారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న హైతీ దేశానికి చెందిన వలసదారుడు ఒకరు తాను ఒకటికి మించి ఓట్లు వేశానని చెబుతున్నట్లు ఉన్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. అయితే దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తికి రష్యా నుంచి ముడుపులు అందాయని గుర్తించారు.

## శరద్ పవార్ రాజకీయాల నుంచి వైదొలగనున్నారా..?

ప్రముఖ రాజకీయ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ – ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ రాజకీయాల నుంచి వైదొలగడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఓ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాజ్యసభలో తమ పదవీకాలం ఇంకా ఏడాది కాలం మిగిలి ఉందని ఇది ముగిసిన అనంతరం మరో పదవిలో కొనసాగాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కాగా ఇప్పటికే శరద్ పవార్ పాల్గొంటున్న పలు సభల్లో ఆయన వ్యతిరేకులు ఇకనైనా రాజకీయాలనుంచి రిటైర్ కావాలని ప్లకార్డులు ప్రదర్శించడంపై మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడో ఒక చోట ఆగిపోవాల్సిందే కదా అంటూ వ్యాఖ్యానించారు. నవంబరు 20న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ(ఎస్పీ) అభ్యర్థి యుగేంద్ర పవార్ తన పెదనాన్న అజిత్ పవార్‌తో తలపడనున్నారు. దీంతో శరద్ పవార్ తన మనవడు యుగేంద్ర తరఫున ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో అజిత్ పవార్ 25 ఏళ్లకు పైగా పనిచేశారని, ఆయన సేవలపై ఎలాంటి సందేహం లేదని అన్నారు. అయితే ఇప్పుడు భవిష్యత్తు కోసం సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కొత్త నాయకుడు అవసరమని ఆయన అన్నారు.



రాబోయే 30 ఏళ్లు పనిచేసే నాయకత్వాన్ని మనం తయారుచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఐదు దశాబ్దాలకు పైగా మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ రాజకీయ నాయకుడిగా సేవలందించిన శరద్ పవార్ భారత రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. పార్లమెంటరీ రాజకీయాల నుంచి ఆయన తప్పుకుంటే ఆ ప్రభావం మహారాష్ట్ర రాజకీయాలపై కూడా ఉంటుంది. కాగా రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. 288 మంది శాసనసభ్యులున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం భాజపా, శివసేన, ఎన్సీపీలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ)లతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

## గాజాలో గత 24గంటల్లో 33మంది మృతి



గాజా: గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ సాగిస్తున క్రూరమైన దాడుల్లో గత 24 గంటల్లో 33మంది మరణించారు. మరో 86మంది గాయపడ్డారు. ప్రధానంగా ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా పట్టణంలో 20మంది చనిపోయారు. ఆ ప్రాంతంలో పాక్షికంగా పనిచేస్తున్న కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మళ్లీ దాడులు జరిగాయి. ఇప్పటికే నీరు, మందులు లేకుండా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ఆస్పత్రిలో పిల్లల వార్డుపై ఇజ్రాయిల్ జెట్‌లు, డ్రోన్‌లతో దాడి జరిపిందని, వైద్య సిబ్బంది, రోగులు కూడా తీవ్రంగా గాయపడ్డారని ఆస్పత్రి డైరెక్టర్ ఈద్ సాబా తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి పై అంతస్తులు బాగా దెబ్బతిన్నాయని, గాయపడిన వారిలో నవజాత శిశువులు కూడా వున్నారని ఆయన తెలిపారు. ఆస్పత్రిపై వరుసగా రెండు రోజుల నుండి దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ దాడుల్లో గాజా నగరంలో నలుగురు, సెంట్రల్ ఏరియాలో ఆరుగురు, ఖాన్ యునిస్ నగరంలో ముగ్గురు చనిపోయారు. ఇప్పటివరకు గాజావ్యాప్తంగా మొత్తం 43,391మంది మరణించగా, 1,02,347మంది గాయపడ్డారు. బెయిట్ లాహియాలో జరిగిన దాడుల్లో 13మంది చిన్నారులు మరణించారు. ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో దాడులు జరిగాయి. మరోవైపు లెబనాన్‌పై కొనసాగుతున్న దాడుల్లో సోమవారం 16మంది మరణించగా, 90మంది గాయపడ్డారు. టైర్, బింట్ జెబియల్ జిల్లాల్లోని గ్రామాలపై దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు లెబనాన్‌లో 3,002మంది మరణించారు. 13,492మంది గాయపడ్డారు. ఈ దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో 37 పట్టణాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. 40వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని పేర్కొంది.

### రష్యా రాకెట్‌లో ఇరాన్ ఉపగ్రహాలు

మాస్కో: ఇరాన్‌కు చెందిన ఉపగ్రహాలను రష్యా మంగళవారం రోదసిలోకి ప్రయోగించింది. రెండు దేశాల మధ్య బలపడుతున్న మైత్రికి ఇది నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.రష్యాలోని వోస్టోచ్నీ కాస్మోడ్రోమ్ నుంచి సోయుజ్ రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఇది 9 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి చేరుకొని 53 ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. అందులో రష్యాకు చెందిన అయనోస్పియర్ పరిశీలన ఉపగ్రహాలు ఉన్నాయి. మిగతావి చిన్నపాటి శాటిలైట్లు. వాటిలో ఇరాన్‌కు చెందిన కౌసర్, హొడోడ్ కూడా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఇరాన్ పౌర అంతరిక్ష కార్యక్రమం అనేక వైఫల్యాలను ఎదుర్కొంది. సిమోర్గ్ రాకెట్ కార్యక్రమం కింద చేపట్టిన ఐదు ప్రయోగాలు వరుసగా విఫలమయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నవేళ రష్యా, ఇరాన్ మధ్య బంధం మరింత బలపడింది. ఇటీవల ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన దాడుల్లో రష్యాకు సంబంధించిన క్షిపణులు ప్రయోగించిందని పలు దేశాలు ఆరోపించిన విషయం తెలిసిందే. అలాగే ఉక్రెయిన్‌పై పోరుకు ఇరాన్ అందించిన దీర్ఘశ్రేణి పోరాట డ్రోన్లను రష్యా ప్రయోగించింది.

### ఇజ్రాయెల్ భద్రతే నా జీవిత లక్ష్యం.. బాధ్యతల తొలగింపుపై స్పందించిన గాలంట్

గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లో హెజ్‌బొల్లాపై పోరు కొనసాగుతున్న వేళ దేశ రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్‌ను తొలగిస్తున్నట్లు ప్రధాని నెతన్యాహు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే తన తొలగింపుపై గాలంట్ స్పందించారు. 'ఇజ్రాయెల్ భద్రతే నా జీవిత లక్ష్యం. దాదాపు 50 ఏళ్లు ప్రజాసేవలో స్థిరంగా, స్పష్టంగా ఉన్నాను. ఐడీఎఫ్, భద్రతా స్థాపన తర్వాతనే నా వ్యక్తిగత భవిష్యత్తు అని నేను భావించాను' అని గాలెంట్ పేర్కొన్నారు. రక్షణ మంత్రిని బాధ్యతల నుంచి తొలగిస్తూ నెతన్యాహు చేసిన ప్రకటనను ప్రతిపక్ష నాయకుడు బెన్నీ గాట్జ్ ఖండించారు. 'ఇది జాతీయ భద్రతను పణంగాపెట్టే రాజకీయం' అని పేర్కొన్నారు. మరోవైపు నెతన్యాహు తీసుకున్న నిర్ణయం గాజాలోని బందీలపై ఎటువంటి ప్రభావం చూపుతుందోనని ఆందోళన వ్యక్తంచేశారు. రక్షణమంత్రి యోవ్ గాలంట్‌ను తొలగిస్తూ నెతన్యాహు తీసుకున్న నిర్ణయంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో మంగళవారం అర్ధరాత్రి టెల్‌అవీవ్‌లోని ప్రధాన వీధుల్లో పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఇజ్రాయెల్ జెండాలతో నెతన్యాహుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈనేపథ్యంలో బందీల విడుదలకు నెతన్యాహు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని నిరసనకారులు విమర్శలు చేశారు. గాజాతో యుద్ధం నేపథ్యంలో ప్రధాని నెతన్యాహు, రక్షణమంత్రి యోవ్ గాలంట్‌ల మధ్య విభేదాలు నెలకొన్నాయి. 'యుద్ధ సమయంలో ప్రధానికి, రక్షణశాఖ మంత్రికి మధ్య పూర్తి నమ్మకం అవసరం. మొదట్లో అలాంటి నమ్మకమే ఉండేది. ఎన్నో సానుకూల ఫలితాలు సాధించాం. దురదృష్టవశాత్తూ ఇప్పుడది కరవైంది. ఇద్దరి మధ్య విశ్వాసం సన్నగిల్లింది' అని నెతన్యాహు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్



బెంగళూరు : సీనియర్ ఐపిఎస్ అధికారిని బెదిరించారన్న ఆరోపణలతో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామి, ఆయన కుమారుడు నిఖిల్ కుమారస్వామి, జెడి (ఎస్) నాయకుడు సురేష్ బాబులపై సంజరు నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అడిషనల్ డిజిపి ఎం చంద్రశేఖర్ ఫిర్యాదుతో బిఎన్ఎస్ చట్టం సెక్షన్ 224 ప్రకారం ఈ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. శ్రీసాయి వెంకటేశ్వర మినరల్స్ (ఎస్ఎస్‌విఎం)కి మైనింగ్ లీజుకు అక్రమంగా అనుమతించారంటూ కుమారస్వామిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన కేసును విచారిస్తున్న కర్ణాటక లోకాయుక్త దర్యాప్తు బృందానికి చంద్రశేఖర్ నేతృత్వం వహిస్తున్నారు.

ఆయన కుమారస్వామిని విచారించడానికి కర్ణాటక గవర్నర్ అనుమతిని కోరారు. ఈ సందర్భంలోనే కుమారస్వామి సెప్టెంబర్ 28, 29 తేదీల్లో నిర్వహించిన మీడియా సమావేశాల్లో తనపై అసత్య ఆరోపణలు చేశారని చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఇక గ్రామీణ బ్యాంక్‌ల విలీనం కేంద్ర ఆర్థిక శాఖ కసరత్తు

కోల్‌కత్తా : గత పదేళ్లలో పలు వాణిజ్య బ్యాంక్‌లను విలీనం చేసి వేల సంఖ్యలో ఉద్యోగాలకు ఎసరు పెట్టిన మోడీ సర్కార్.. తాజాగా గ్రామీణ బ్యాంక్‌లను కుదించడానికి కసరత్తు చేస్తోంది. దేశంలో ప్రస్తుతమున్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ (రీజినల్ రూరల్ బ్యాంక్)లను 28కి తగ్గించాలని ఆర్థికశాఖ యోచించింది. ఇందుకోసం ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదంతో కేంద్రం రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తోంది. ఈ సంప్రదింపుల బాధ్యతను నాబార్డుకు అప్పగించినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యాపారులకు సులభంగా రుణాలివ్వడానికి ఆర్ఆర్‌బి చట్టం–1976 కింద గ్రామీణ బ్యాంకులు ఏర్పడ్డాయి. గ్రామీణ బ్యాంకుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 50 శాతం వాటా ఉంది. మరో 35 శాతం స్పాన్సర్ బ్యాంక్‌కు, మిగతా 15 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ సహా 12 రాష్ట్రాల్లో ఒక్కటి కంటే ఎక్కువ గ్రామీణ బ్యాంక్‌లు సేవలందిస్తున్నాయి. కాగా తెలంగాణలో మాత్రం




తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒక్కటే ఉంది.విలీన ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న 15 ఆర్ఆర్‌బిలు విలీనం కానున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నాలుగు బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో కెనరా బ్యాంక్‌కు చెందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ ఆధీనంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు విలీన ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ నాలుగు బ్యాంక్‌లను ఒక్కటిగా చేసి.. కెనరా బ్యాంక్ కిందకు తీసుకురావాలని భావిస్తున్నట్లు సమాచారం.

## ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రితో జై శంకర్ భేటీ

కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాతో భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిలకడగా వృద్ధి చెందుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యానించారు. బలమైన రాజకీయ సంబంధాలు, రక్షణ, భద్రతా సహకారం, విస్తరించిన వాణిజ్యం, లోతైన విద్యా సంబంధాల్లో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. కాన్‌బెర్రాలో 15వ భారత్ – ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రుల చర్చల సందర్భంగా ఆస్ట్రేలియా విదేశాంగ



మంత్రి పెన్నీ వాంగ్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఇరు దేశాల పొరుగు ప్రాంతాలు, ఇండో–పసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లతో సహా అంతర్జాతీయ పరిస్థితులపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. అనంతరం ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అనంతరం ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ, ఇరు దేశాల భాగస్వామ్యం మన ప్రాంత శాంతి సుస్థిరతలకు, సంక్షేమానికి కీలకమని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది భారత్‌కు 'ఫస్ట్ నేషన్స్ బిజినెస్ మిషన్'ను పంపించనున్నట్లు వాంగ్ ప్రకటించారు. విదేశాల్లో కొత్త మార్కెట్లకు, కొత్త వాణిజ్య భాగస్వామ్యాలకు ఈ మిషన్ మద్దతుగా నిలుస్తుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశుద్ధమైన ఇంధనం, వ్యవసాయం, విద్య, నైపుణ్యాలు, పర్యాటకంతో సహా పలు కీలక రంగాల్లో పరస్పరం సహకరించుకుంటామని చెప్పారు. ఆస్ట్రేలియా–భారత్ సైబర్, క్రిటికల్ టెక్నాలజీ భాగస్వామ్యం కింద ఆరు ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం నిధులు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమైన రంగాల్లో సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు చెప్పారు.

### ఎస్ఐని చంపేసిన గుజరాత్ లిక్కర్ మాఫియా

గాంధీనగర్ : గుజరాత్‌లో లిక్కర్ మాఫియా రెచ్చిపోయింది. అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిని ఆపేందుకు యత్నించిన ఒక ఎస్ఐని దారుణంగాహత్య చేసింది. ఈ ఘటన సురేంద్రనగర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో సంభవించింది. పోలీసు అధికారులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం అక్రమంగా మద్యం సరఫరా అవుతుందనే పక్కా సమాచారంతో దాసడ–పట్టి రహదారిపై కథాడ గ్రామ సమీపంలో రాష్ట్ర మానిటరింగ్ సెల్ (ఎస్ఎంసి) సభ్యులు, ఎస్ఐ జెఎం పఠాన్ తన బృందంతో కాపు కాసారు. మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిని అడ్డుకునేందుకు బారికేడ్లతో రోడ్‌బ్లాక్ కూడా చేశారు. ఎస్‌యువి, తన ట్రైలర్‌తో పాటు వీటిని ఢకొట్టుకుని ముందుకు దూసుకొచ్చింది. దీంతో ఎస్‌యువిని అడ్డుకునే ప్రయత్నం చేశారు పఠాన్. దాని హెడ్‌లైట్ల కాంతికి పఠాన్ కళ్లుమూసుకున్నాయి. దీని వలన పఠాన్ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి ట్రాలర్ వెనుక భాగాన్ని ఢకొట్టారు. ఈ ప్రమాదంలో పఠాన్ తలకు బలమైన గాయమైంది.

# చక్కని ఆరోగ్యం



## ప్రతిరోజూ గ్రీన్ టీ తాగితే ఏమవుతుందంటే?

గ్రీన్ టీ తాగే ట్రెండ్ ప్రస్తుతం బాగా పెరిగింది. ఫ్యాటీ లివర్ ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం గ్రీన్ టీని తయారు చేసి తాగడం చేస్తున్నారు ప్రజలు. చాలామంది గ్రీన్ టీ బరువు తగ్గడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని నమ్ముతారు. ఇది జీవక్రియ రేటును సరిచేయడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీన్ని రోజూ సరైన మోతాదులో తీసుకుంటే, దాని ప్రభావం వల్ల ముఖంలో కూడా మంచి రూపం కనిపిస్తుంది. ఆరోగ్య నిపుణులు, డైటీషియన్లు కూడా ప్రతిరోజూ ఈ హెల్తీ డ్రింక్ తాగాలని సూచిస్తున్నారు. అయితే, గ్రీన్ టీ వినియోగానికి సంబంధించి ప్రజల మనస్సులో చాలా ప్రశ్నలు ఉన్నాయి. అందులో ఖచ్చితంగా తలెత్తే ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే.. అది ఎక్కువగా తాగడం వల్ల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటుందని. ఇకపోతే, గ్రీన్ టీ తాగడానికి సంబంధించిన కొన్ని తప్పులు, ముఖ్యమైన విషయాలనుచూస్తే.. వేసవిలో దీన్ని ఎక్కువగా తాగడం వల్ల ఒక్కోసారి ముక్కు నుంచి రక్తం లేదా ఇతర హాని కలుగుతుందని ఆయుర్వేద నిపుణులు తెలిపారు. చలికాలంలో కూడా దీన్ని ఒకటి లేదా రెండు కప్పులు మాత్రమే తాగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి ఎక్కువ కప్పులు తాగుతారు. దాని కారణంగా వారికి జీర్ణ సమస్యలు మొదలవుతాయి. కొంతమంది రోజు మొత్తంలో టీ, కాఫీ, గ్రీన్ టీ ఇలా అన్ని తాగుతుంటారు. ఆయుర్వేద నిపుణులు ఈ అలవాటును పెద్ద తప్పుగా పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల మీ శరీరానికి లాభానికి బదులు హాని కలుగుతుందని అంటున్నారు. ఒకవేళ కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలున్న వారు పొరపాటున కూడా గ్రీన్ టీని తాగకూడదు. ఇలా చేయడం వల్ల పొట్ట ఆరోగ్యం పాడవుతుంది. అజీర్తి సమస్య ఉన్న వ్యక్తులు దానిని మీ నుండి దూరంగా ఉంచాలి.



## ఈ లక్షణాలు ఉంటే కిడ్నీ క్యాన్సర్ కావచ్చు

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ క్యాన్సర్ వేగంగా పెరుగుతోంది. కిడ్నీలో ఉండే అనారోగ్యకరమైన కణాలు అనియంత్రితంగా పెరగడం, కణితి రూపంలో ఉన్నప్పుడు ఈ వ్యాధి సంభవిస్తుంది. ఈ వ్యాధి ఏ వయస్సులోనైనా సంభవించవచ్చు. కానీ ప్రజలలో పెరుగుతున్న వయస్సుతో ప్రమాదం పెరుగుతుంది. స్త్రీల కంటే పురుషులకు కిడ్నీ క్యాన్సర్ వచ్చే అవకాశం రెండింతలు. ప్రారంభ దశలలో మూత్రపిండ క్యాన్సర్ లక్షణాలు కనపడవు. కాబట్టి అంత సులువుగా కనిపెట్టలేము. ఇకపోతే, మూత్రపిండాల క్యాన్సర్ ప్రారంభ లక్షణాల విషయానికి వస్తే.. మూత్రపిండ క్యాన్సర్ అత్యంత సాధారణ లక్షణం మూత్రంలో రక్తం రావడం. మూత్రంలో పింక్, ఎరుపు లేదా గోధుమ రక్తం కనిపించవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన కిడ్నీ క్యాన్సర్ సంకేతం. అలాగే కడుపు లేదా వెన్ను, ఇంకా వెనుక భాగంలో నొప్పి ఎక్కువగా ఉంటే మూత్రపిండ క్యాన్సర్ లక్షణం. ఈ నొప్పి నిరంతరంగా లేదా అడపాదడపాగా ఉండవచ్చు. కిడ్నీ క్యాన్సర్ శరీరంలో అలసట, బలహీనతను కలిగిస్తుంది. మీరు వ్యాయామం లేకుండా బరువు కోల్పోతే అది కూడా కిడ్నీ క్యాన్సర్ సంకేతం కావచ్చు. కిడ్నీ క్యాన్సర్ యొక్క ఇతర లక్షణాల విషయానికి వస్తే.. అధిక రక్తపోటు, ఆకలి నష్టం, వికారం, వాంతులు, జ్వరం, రక్తహీనత ఉంటాయి. ధూమపానం చేసేవారిలో కిడ్నీ క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. అలాగే అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో కిడ్నీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు మూత్రపిండాల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మీ కుటుంబంలో ఎవరికైనా కిడ్నీ క్యాన్సర్ ఉంటే, మీ రిస్క్ కూడా పెరుగుతుంది. పాలీసిస్టిక్ కిడ్నీ వ్యాధి వంటి కొన్ని రకాల కిడ్నీ వ్యాధి కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాడ్మియం, ట్రైక్లోరెథిలిన్ వంటి కొన్ని రసాయనాలు కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

## కీళ్ల సమస్యలకు చెక్ పెట్టాలంటే..!



వయస్సు పెరగడం, జీవనశైలిలో మార్పులు వల్ల చాలా మంది ఈ రోజుల్లో కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వయస్సు పెరిగిన తర్వాత అనారోగ్య సమస్యలు రావడమనేది సాధారణమే. కానీ పోషకాలు లేని ఆహారం తీసుకోవడం వల్ల ఈ రోజుల్లో చాలామంది కీళ్ల సమస్యలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యల నుంచి అయిన విముక్తి చెందాలంటే ముఖ్యంగా చేయాల్సింది ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బాడీకి ఆరోగ్యాన్నిచ్చే ఆహారాలు తీసుకోకపోవడం వల్లే అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరు పోషకాలు ఉండే ఫుడ్ తీసుకోకపోవడం వల్ల ఎక్కువగా కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కీళ్ల సమస్యలకు జాగ్రత్త వహించకపోతే ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధులు బారిన పడాల్సి వస్తుంది. ఈ రోజుల్లో కొందరు యంగ్ ఏజ్‌లోనే కీళ్ల సమస్యల బారిన పడుతున్నారు. ఈ సమస్య వస్తే నడవడం, ఎక్కువ సమయం కూర్చోలేకపోవడం, తమ పనులు చేసుకోవడానికి కూడా చాలా కష్టం అవుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాయామం వంటివి చేయాలి. అయితే కీళ్ల సమస్యలు ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చో తెలుసుకోవాలంటే స్టోరీ మొత్తం చదివేయండి.

కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారు పోషకాలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉండే పాలు, గుడ్లు, చేపలు తీసుకోవాలి. వారినికొకసారి అయిన చేపలను తినడం అలవాటు చేసుకోవాలి. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్ల సమస్యలను తగ్గించడంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. డైలీ వ్యాయామం చేయడం, వాకింగ్, యోగా, మెడిటేషన్ వంటివి చేస్తుండాలి. కీళ్ల సమస్యలు ఉన్నవారు చిప్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, నూడిల్స్, పోషకాలు లేనివి ఎక్కువగా తీసుకోకూడదు. ముఖ్యంగా ప్లాస్టిక్‌లో ఉన్న పదార్థాలను అసలు తినకూడదు. ఆర్టిఫిషియల్ స్విటెనర్ కూడా తినకూడదు. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు కీళ్ల సమస్యలు కూడా పెరుగుతాయి.

కీళ్ల సమస్యలు ఉన్నవారు డాక్టర్ పరివేక్షణలో మందులు వాడటంతో పాటు సహజంగా కూడా కొన్ని నియమాలు పాటించాలి. ఇంట్లోనే పోషకాలు ఉండే ఆహారం తీసుకుంటూ శారీరక శ్రమపై కూడా ఇంట్రెస్ట్ చూపించాలి. బరువు ఎక్కువగా ఉంటే కీళ్ల సమస్యలు ఉన్నవారు కాస్త తగ్గడానికి ప్రయత్నించాలి. ఈ కీళ్ల సమస్యలు ఉంటే కొందరికి సరిగ్గా నిద్ర కూడా పట్టదు. దీంతో మానసికంగా కూడా ఇబ్బంది పడుతుంటారు. శరీరానికి సరిపడా నిద్రపోవాలి. ఎక్కడైతే కీళ్ల నొప్పులు ఉంటాయో అక్కడ హీటింగ్ ప్యాడ్‌ను పెట్టాలి. వేడి తగలడం వల్ల కీళ్ల నొప్పులు సమస్యలు తొందరగా తగ్గుతాయి. కూర్చోని యోగా, మెడిటేషన్ చేయాలి. ఇలాంటి నియమాలు పాటిస్తే కీళ్ల సమస్యలను ఈజీగా తగ్గించుకోవచ్చు. లేకపోతే నొప్పి అధికమయ్యే ప్రమాదం ఉంటుంది.

## వీటిని పచ్చిగా తింటున్నారా..

### అయితే మీరు డేంజర్‌లో పడినట్లే!



పచ్చి కూరగాయలు ఆరోగ్యానికి మంచివే. వీటిని డైలీ తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతుంటారు. అయితే కూరగాయల్లో క్యారెట్, బీట్‌రూట్ ఇలా కొన్నింటిని పచ్చిగా తింటారు. వీటిని పచ్చిగా తిన్నా కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే కొన్ని రకాల పదార్థాలను మాత్రం అసలు పచ్చిగా తినకూడదు. అలా తినడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఫిట్‌నెస్ పాటించేవారు గుడ్లు, పాలు వంటి వాటిని పచ్చిగా తింటారు. తెలియక కొందరు పచ్చిగా ఉండే పదార్థాలను తినడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పచ్చిగా తినడం వల్ల తినే ఫుడ్ జీర్ణం కాదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే పచ్చిగా తినకూడదని ఆహార పదార్థాలేంటి? వాటిని తినడం వల్ల కలిగే నష్టాలు ఏంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి.బంగాళదుంపలు: వీటిని పచ్చిగా తింటేనే ఆరోగ్యమని కొందరు తింటుంటారు. అయితే వీటిని పచ్చిగా తినడం వల్ల ఆరోగ్యానికి చెడు జరుగుతుంది. పచ్చి బంగాళ దుంప తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అలాగే పచ్చి బంగాళ దుంపలో గ్లైకో ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి శరీరానికి హాని కలిగించడంతో పాటు అలెర్జీలకు దారితీస్తుంది. వీటిని పచ్చిగా కంటే వండుకుని తినడమే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు. చిక్కుడు కాయలు: చిక్కుడు కాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఉండే పోషకాల వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే వీటిని పచ్చిగా తినడం ఆరోగ్యానికి హానికరం. పచ్చిగా తినడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని వండి తింటేనే ఆరోగ్యం. లేకపోతే జీర్ణ సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. పచ్చి గుడ్లు, పాలు:

కొందరు జిమ్‌కు వెళ్లే వాళ్లు పచ్చి గుడ్లు, పాలను తింటారు. సాధారణంగా ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. కానీ పచ్చి గుడ్లు, పాలను తీసుకోవడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. వీటిని తింటే అనారోగ్య సమస్యల బారిన పడతారు. పాలను మరిగించకుండా తాగితే పాలలోని బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది.

దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు, అలెర్జీ, చర్మ సమస్యలు కూడా వస్తాయి. గుడ్లు ఉడికించి తినడమే ఆరోగ్యానికి మంచిది. డైలీ ఉడికించి తింటేనే బలంగా ఉంటారు. మొలకలు: మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఇందులోని పోషకాలు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది.

అయితే కొందరు వీటిని పచ్చిగానే తింటారు. ఇలా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మొలకెత్తిన గింజలను వేడి చేయకుండా పచ్చిగా తింటే అందులోని పోషకాలు శరీరానికి అందవు. కాబట్టి స్టీమ్ చేసి లేదా ఉడికించి మాత్రమే మొలకెత్తిన గింజలను తీసుకోండి.

## మెంతి ఆకుకూరతో.. ఆ సమస్యలన్నీ పరార్..



ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి ఒక్కరిని పట్టిపీడించే సమస్య డయాబెటిస్ సమస్య.. చిన్న పెద్ద తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారి బారిన పడుతూ ఉన్నారు. దీంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యము..ఇందుకోసం మన జీవనశైలి ఆహార విషయంలో కూడా చాలా మార్పులు చేసుకోవాలంటు ఆరోగ్య నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. డయాబెటిస్ బాధ్యతలు మెంతుకూరను తమ ఆహారంలో చేర్చుకున్నట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని తెలియజేస్తున్నారు. నిజానికి మధుమేహ గ్రహస్తులకు మెంతి ఆకుకూర అనేది గొప్ప ఆహారం. మెంతి ఆకుకూరను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం. మెంతి ఆకుకూరలో యాంటీ డయాబెటిస్ గుణాలు చాలా పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా మెంతి గింజలలో కూడా ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయట. అందుకు సంబంధించి సౌదీ అరేబియాలో ఒక విశ్వవిద్యాలయంలో పరిశోధనలో ఈ విషయాలు బయటపడ్డాయట. ఇందులో యాంటీ కాన్సర్, యాంటీ పరాసిటిక్, హైపో కొలస్ట్రాలేమిక్, యాంటీ డయాబెటిక్, యాంటీ ఫెర్టిలిటీ ఇతరత్ర లక్షణాలు మెంతి ఆకులలో చాలా ఉన్నాయని తెలియజేశారు. ప్రతిరోజు ఆహారంలో ఈ ఆకుకూరను చేర్చుకోవడం వల్ల ప్రోటీన్స్ ఫైబర్ వంటివి పుష్కలంగా శరీరానికి అందుతాయట. మధుమేహంలో మెంతి ప్రయోజనాలు విషయానికి వస్తే టైప్–1, టైప్–2 డయాబెటిస్ కి జీర్ణక్రియ లక్షణాలను తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుందట. దీనివల్ల రోగులు రక్తంలో ఉండే చక్కెర స్థాయిని సైతం తగ్గించేలా చేస్తుంది.టైప్ –1 డయాబెటిస్ రోగులు ప్రతిరోజు ఆహారంలో 100 గ్రాముల మెంతి పొడిని గింజలను తీసుకున్నట్లు అయితే చెడు కొలెస్ట్రాల్, ఎల్ డి ఎల్, తగ్గుతుందని పరిశోధకులు ఇటీవల తెలియజేశారు. మెంతిలోని ఉండే యాంటీ వైరల్ వల్ల గొంతు నొప్పి నుంచి వెంటనే ఉపశమనాన్ని కలిగిస్తాయట. అలాగే జుట్టు రాలే వాళ్లకు కూడా పెరిగేలా చేస్తుందని మలబద్ధక సమస్య, మూత్రపిండ వ్యాధి, పేగు ఆరోగ్యం, లైంగిక సమస్యలు ఇతరత్రా వాటిని మెంతి ఆకుకూరలు ప్రభావితం చేస్తాయట.. ఈ మెంతి ఆకులతోనే కాకుండా నీరు, చట్నీ, ఫ్రై చేసుకుని తిన్నా కూడా పలు రకాల వాటిల్లో వేసుకొని తిన్నా కూడా ఉపయోగం ఉంటుందట.

## ప్రతిరోజు పరగడుపున ఈ ఆకు నమిలితే..!



మన చుట్టూ దొరికేటువంటి ఆకుకూరలలో, కాయగూరలలో చాలా పోషకాలు ఉన్నవి.. అలా మనకి దొరికేటువంటి వాటిలో జామ ఆకులు కూడా ఒకటి. ప్రతిరోజు ఉదయం పరగడుపున ఎవరైనా సరే ఈ ఆకుని నమ్మడం వల్ల మెరుగైన ఫలితాలు లభిస్తాయట.. ముఖ్యంగా జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు వీటిని నమలడం వల్ల ఉపశమనం పొందుతారని జామ ఆకుల టీ తాగడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయట. ముఖ్యంగా డయేరియాతో ఇబ్బంది పడేవారు జామ ఆకు టీ తాగితే సమస్యను తగ్గించుకోవచ్చుట. జామ ఆకులలో ఉండేటువంటి ఖనిజాలు విటమిన్స్ శరీరానికి చాలా పోషకాలను అందిస్తాయి. ముఖ్యంగా ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ప్రోటీన్స్విటమిన్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. ఎప్పుడైనా సరే జామ ఆకు టీను తాగడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో జామ ఆకును తాగితే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. ఈ జామ టీ తాగడం వల్ల బేబీ కంట్రోల్లో ఉంటుందట. అలాగే శరీరంలో మెటబాలిజం రేటు కూడా తగ్గిపోతుందని.. గర్భిణీ స్త్రీలకు జామ ఆకుల టీ కానీ , జామ ఆకులను తగకపోవడం మంచిదట. జామ ఆకులలో ఎక్కువగా యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ ,మైక్రోబియల్స్ వంటివి ఉంటాయి ఇవి రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిని సైతం అదుపులో ఉంచేలా చేస్తాయి. ఈ జామ ఆకులను నీటిలో వేసి బాగా మరిగించి ఆ తర్వాత ఆ నీటిలోకి కాస్త తేనె, నిమ్మకాయను పిండుకొని తాగితే.. కడుపులో ఉన్న చెడు మలినాలన్నీ కూడా బయటికి వచ్చేస్తాయట. జామ ఆకుల టీని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరబడమే కాకుండా ముఖంపై ఉండే మచ్చలు కూడా పోగొట్టేలా చేస్తుంది.



# సినిమా





## గేమ్ ఛేంజర్ టీజర్ వచ్చేస్తుంది

గ్లోబల్ స్టార్ రాంచరణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్ అప్‌డేట్ రానే వచ్చింది. తాజా టాక్ ప్రకారం నవంబర్ 9న గేమ్ ఛేంజర్ టీజర్ లాంచ్ చేయబోతున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను లక్నోలో నిర్వహించనున్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. మొత్తానికి శంకర్ ఈ సారి రూటు మార్చి ఏకంగా నార్తిండియాలో ప్లాన్ చేసి భారీ స్కెచ్ వేశాడని అర్థమవుతోంది. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## మమ్మల్ని ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడతారు



హీరోయిన్ తాప్సీ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్లతో ఇండిస్ట్రీలో ఎలా ప్రవర్తిస్తారో చెప్పారు. 'డంకీ, జూడ్వా2 చిత్రాలకు పెద్దమొత్తంలో పారితోషికాలు అందుకున్నానని ఈ మధ్య కొందరు నాపై కథనాలు రాశారు. వారికి తెలీని విషయం ఏంటంటే, కథానాయికలు అడిగినంత పారితోషికాలు ఇచ్చేలా పరిశ్రమ లేదు. ఇండిస్ట్రీలో హీరోయిన్స్‌ని ఒక్కొక్కరూ ఒక్కోలా చూస్తారు. పెద్ద హీరోలున్న సినిమాల్లో హీరోయిన్లకు విలువే ఉండదు. కొందరు హీరోలు ట్రెండింగ్‌లో ఉన్న హీరోయిన్లను ఎంచుకుంటారు. మరి కొందరు తమని డామినేట్ చేయని వాళ్లను హీరోయిన్లుగా తీసుకుంటారు. ఆ విధంగా హీరోయిన్లను హీరోలు డిసైడ్ చేస్తున్న రోజులివి. కొందరు నిర్మాతలైతే మాతో సినిమాలు చేస్తూ మమ్మల్ని ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడతారు. ఇలాంటి వారందరితో పోరాటం చేస్తూ ముందుకెళ్తున్నాం. అందుకే పిచ్చిరాతలు రాయకండి.' అంటూ హెచ్చరించారు.

## ఫహాద్ ఫాసిల్ సినిమాపై కన్నేసిన రవితేజ

మాలీవుడ్ నుంచి ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుని.. పాన్ ఇండియా స్టార్ డమ్ కొట్టేసిన అతికొద్ది మంది యాక్టర్లలో ఫహద్ ఫాసిల్ ఒకడు. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజ్ మామూలుగా ఉండదు. ఫహద్ ఫాసిల్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఆవేశం. గ్యాంగ్ స్టర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఇప్పుడీ సినిమా తెలుగులో కూడా రాబోతుందా..? తాజా కథనాలు అవుననే సంకేతాలిస్తున్నాయి. టాలీవుడ్ యాక్టర్ రవితేజ ఆవేశం తెలుగు రీమేక్ హక్కులను సొంతం చేసుకున్నట్టు ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ కథ రవితేజ మ్యానరిజానికి పర్‌ఫెక్ట్ సెట్ అవుతుంది. అయితే మరి రవితేజ హీరోగా నటిస్తాడా..? లేదంటే హోం బ్యానర్ ఆర్‌టీ టీమ్ వర్క్స్ బ్యానర్‌లో తెరకెక్కించి నిర్మాతగానే వ్యవహరిస్తాడా..? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వార్తలపై రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. ఫహద్ ఫాసిల్ నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ డిసెంబర్ 5న గ్రాండ్‌గా విడుదల కానుంది. రవితేజ ప్రస్తుతం ఆర్‌టీ 75 ప్రాజెక్టుతో బిజీగా ఉన్నాడు.




## పుష్పరాజ్ వర్సెస్ షెకావత్

### ట్రెండింగ్‌లో అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ ట్రైలర్ బ్లాస్ట్ లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ –సుకుమార్ కాంబో వస్తోన్న క్రేజీ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుంది. మరోసారి శ్రీవల్లిగా సందడి చేయనుంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీ రోల్ చేస్తుండగా.. భన్వర్ సింగ్ షెకావత్ పాత్రలో మరోసారి సందడి చేయబోతున్నాడు. షెకావత్ సార్.. ఒకటి తగ్గింది.. అంటూ పుష్ప రాజ్, షెకావత్ మధ్య డైలాగ్ వార్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దీనికి మించిన ఫీవర్ రెండో పార్టులో కూడా ఉండబోతున్నట్టు తెలియజేస్తూ.. త్వరలోనే బ్లాస్ట్ ఉండబోతుంది.. ట్రైలర్ లోడింగ్ అంటూ కొత్త పోస్టర్ షేర్ చేశారు. బన్నీ, ఫహద్ ఫాసిల్ ఫేస్ టు ఫేస్ అన్నట్టుగా ఉన్న స్టిల్ క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్ ప్లాన్ భారీగానే ఉండగా.. బీహార్‌లోని పాట్నాలో నవంబర్ చివరలో షురూ కానుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. అటు నుంచి హుబ్లీ, కోచి, చెన్నైలలో ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేశారట. ముంబైలో ట్రైలర్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్.


## రకుల్ ప్రీత్ సింగ్‌పై దారుణమైన ట్రోలింగ్!



రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కన్నడ మూవీ 'గిల్లి'తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో తొలిసారిగా 'కెరటం'లో నటించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో మంచి గుర్తింపును సాధించింది. ఆ తర్వాత సూపర్ స్టార్ మహేశ్‌బాబు, మెగా హీరో రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల్లో అవకాశాలను దక్కించుకొని.. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌కు దూరమైంది. దీపావళి పండుగ ఫైర్ క్రాకర్స్ గురించి చేసిన వ్యాఖ్యలను పలువురు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇంటర్వ్యూలో ఓ ప్రశ్నకు రకుల్ బదులిస్తూ.. 'దీపావళికి అంతా ఫైర్‌కాకర్స్ కాలుస్తుంటారు. చిన్నప్పుడు దీపావళి పండుగ సమయంలో మా పాప రూ.500 నోట్ ఇచ్చాడు. ఇప్పుడు రూ.500 ఎందుకిస్తున్నారు? అని అడిగాను. ఈ డబ్బుతోనే కదా నువ్వు ఫైర్‌కాకర్స్ కొని కాలుస్తావు. దాంతో ఎంత కాలుష్యమో తెలుసా? అని ప్రశ్నించారు. అదే డబ్బును అవసరం ఉన్న వారికి పేదవారికి ఇవ్వొచ్చని.. లేకపోతే చాక్‌లెట్స్, ఇంకా ఏమైనా కొని ఇవ్వచ్చని చెప్పారు. ఆయన చెప్పింది నిజమేనని అనిపించిందని, ఆ సమయంలో 5వ తరగతి చదువుతున్నాను. అప్పటి ఇప్పటి వరకు మళ్లీ బాణాసంచా కాల్చలేదు' అంటూ రకుల్ వివరించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు ఆమెపై ట్రోల్ చేస్తున్నారు. ఓ యూజర్ ఖరీదైన బట్టలు ఎందుకు ధరిస్తున్నారు ? అదే డబ్బును పేదలకు దానం చేస్తారా? అని ఒకరు ప్రశ్నించారు. మరొకరు చికెన్ తినే సమయంలో నోట్లు కూడా తింటారా? మరో యూజర్ కామెంట్ చేశాడు. 'దేవుడికి ధన్యవాదాలు. నా తల్లిదండ్రులు ఇలా కాదు. నా బాల్యాన్ని ఎంజాయ్ చేసేందుకు అనుమతించారు. మంచి చెడులకు మధ్య తేడాను కూడా నేర్పించారు' మరో నెటిజన్ అంటూ స్పందించాడు. ఇదిలా ఉండగా.. రకుల్ ప్రీత్ సింగ్ చివరగా ఇండియన్–2 మూవీలో నటించింది. ప్రస్తుతం, హిందీలో అజయ్ దేవగన్‌తో 'దే దే ప్యార్ దే 2' మూవీలో నటించనున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానున్నది.

## తెలుగులో కీర్తి సురేశ్ రివాల్వర్ రీటా

ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉండగా.. ఈ భామ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రివాల్వర్ రీటా చంద్రు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రం తెలుగు పంపిణీ హక్కులను హాస్య మూవీస్ నిర్మాత రాజేశ్ దండా దక్కించుకున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రంలో రాధిక, అజయ్ ఘోష్, సునీల్, జాన్ విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన రివాల్వర్ రీటా టీజర్‌లో.. కీర్తి సురేశ్ మార్క్ హ్యూమర్ టచ్‌తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్‌గా సాగుతోంది. కీర్తి సురేశ్ మార్కెట్‌లో కూరగాయలు కొంటుండగా.. పాత అంబాసిడర్ కారులో ఉన్న దొంగలునుంచి ఆమెను చూస్తారు. కారులో కీర్తిసురేశ్ దగ్గరకు వచ్చి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్తారు. ఇంతకీ మీరు రా ఏజెంటా అని కీర్తిసురేశ్‌ను దొంగలు అడిగితే.. కాదు అని చెప్తుంది. ఇంతలోనే రాధికా శరత్కుమార్ (తల్లి) కీర్తిసురేశ్‌కు ఫోన్ చేసి కూరగాయలతో త్వరగా రమ్మని చెప్తుంది.



# ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!





ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలులేదని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పును ఇచ్చింది. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు మరో ఆరుగురు న్యాయమూర్తులు ఒకటి.. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధూలియా వేర్వేరుగా మూడు తీర్పును రాశారు.
సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ రాజేశ్ బిండాల్, జస్టిస్ ఎస్సీ శర్మ, జస్టిస్ ఏజీ మసీహ్ రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపి తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుందని.. ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చని.. కానీ, ఒక వ్యక్తికి చెందిన ప్రతి వనరునూ ఉమ్మడి ప్రయోజనంగా పరిగణించబడదని.. అది భౌతిక అవసరాలకు తగినదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.
దాంతో సుప్రీంకోర్టు 1978 నాటి ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:3 మెజారిటీతో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. ప్రత్యేక ఆర్థిక, సామ్యవాద భావజాలం స్ఫూర్తితో ప్రభుత్వం ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చని ఏడుగురు న్యాయమూర్తుల మెజారిటీ నిర్ణయం పేర్కొంది. సర్వోన్నత న్యాయస్థానం తాజా తీర్పుతో ప్రైవేట్ యాజమాన్యాల యాజమాన్యంలోని అన్ని వనరులను ఇకపై ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుండదు.
సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. బెంచ్ నిర్ణయాన్ని జస్టిస్ బివి నాగరత్న పాక్షికంగా విభేదించగా.. జస్టిస్ సుధాన్షు ధులియా పూర్తిగా విభేదించారు. రాజ్యాంగం ప్రకారం, ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని మంగళవారం 7:2 మెజారిటీ నిర్ణయంలో సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, కొన్ని కేసుల్లో ప్రభుత్వాలు ప్రైవేట్ ఆస్తులను క్లెయిమ్ చేసుకోవచ్చని సీజేఐ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది.

# ఐదుగురు రెబల్స్‌పై ఉద్ధవ్ థాకరే వేటు



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగుబాటు అభ్యర్థుల బెడద ఈసారి ఎక్కువగా ఉంది. దీంతో బుజ్జగింపు, క్రమశిక్షణా చర్యల్లో ప్రధాన కూటమి పార్టీలు తలమునకలవుతున్నాయి. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు నిరాకరించిన ఐదుగురు తిరుగుబాటు అభ్యర్థులపై ఉద్ధవ్ థాకరే సారథ్యంలోని శివసేన మంగళవారంనాడు పార్టీ బహిష్కరణ వేటు వేసింది. పార్టీ టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరించడంతో ఈ ఐదుగురు నేతలు స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల బరిలోకి దిగారు. శివసేన (యూబీటీ) బహిష్కరణ వేటు పడిన నేతల్లో యవత్మాల్‌లోని వని జిల్లా హెడ్ విశ్వాస్ నాందేకర్. ఝరికి చెందిన చంద్రకాంత్ ఘుగుల్, మెరెగావ్ నేత సంజయ్ అవారి, బివాండీ ఈస్ట్ ఎమ్మెల్యే రూపేష్ మహాత్రే, వనికి చెందిన ప్రసాద్ థాకరే ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందునే ఈ ఐదుగురు నేతలను పార్టీ నుంచి బహిష్కరించినట్టు శివసేన (యూబీటీ) ఒక ప్రకటనలో తెలిపింది. మహాత్రే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయనకు ఈసారి పార్టీ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీలోకి దిగారు. పద్నేకర్ సైతం వెర్సోవా నుంచి నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదు. పలువురు ఇతర నేతలు కూడా ఇంటిపెండెంట్లుగా నామినేషన్లు వేసినప్పటికీ వారిని పార్టీ ఒప్పించి నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేసింది. ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ, బీజేపీతో కూడిన మహాయుతి కూటమి, కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్‌సీపీ , ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనతో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమి మధ్యే ఈసారి ప్రధానంగా ఎన్నికల పోటీ నెలకొంది. అయితే రెబల్స్ బెడద వల్ల ఓట్లు చీలి పార్టీల గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో రెండు కూటమిలు తెరవెనుక నామినేషన్ల ఉపసంహరణకు ప్రయత్నాలు సాగించాయి. కొందరు అసంతృప్తి నేతలు ఆయా పార్టీలకు రాజీనామా చేశారు. ఎంవీఏ నుంచి 14 మంది నేతలు పార్టీ ఆదేశాలకు భిన్నంగా నామినేషన్లు వేయగా, ఆ తర్వాత కొందరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈనెల 21న ఒకేవిడతలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

# పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు



పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 25న సమావేశాలు ప్రారంభమవుతాయని, డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇవాళ (మంగళవారం) ఎక్స్ వేదికగా ప్రకటించారు. " కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20, 2024 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి" అని ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొందిన 75వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 26, 2024న సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కాగా 'ఒకే దేశం, ఒకే ఎన్నికల' ప్రతిపాదన, శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై అధికార, విపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరగవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు**

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024ను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. గుర్గావ్‌లోని బాద్‌షాపూర్ ప్రాంతంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కాగా వక్ఫ్ బిల్లు సవరణలను బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. అయితే జగదాంబికా పాల్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబర్ 26 నాటికి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆ రోజు పార్లమెంట్ ఉభయసభ ప్రత్యేక సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కిరణ్ రిజుజు తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాం గ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్క రించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలి సింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదిం పజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రక టించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జ మిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతి రేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

# ఎన్నికల్లో పోటీపై శరద్ పవార్ సంచలన ప్రకటన




**బారామతి:** భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయరాదని తాను అనుకుంటున్నట్టు నేషనల్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్ పవార్ సంచలన ప్రకటన చేశారు. బారామతిలో ఎన్సీ (ఎస్పీ) అభ్యర్థి, తన మనుమడు యుగేంద్ర పవార్ తరఫు మంగళవారంనాడు ఎన్నికల ర్యాలీలో పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 14 సార్లు తాను ఎన్నికల్లో పోటీ చేసానని, ప్రస్తుత రాజ్యసభ పదవీకాలం ముగిసిన తర్వాత పార్లమెంటరీ స్థానాన్ని విడిచిపెట్టాలా వద్దా అనే దానిపై ఆలోచిస్తానని చెప్పారు. ప్రజా సేవ చేసేందుకు ఎన్నికల్లో గెలవాల్సిన పని లేదని, కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని అన్నారు. "నేను అధికారంలో లేను. రాజ్యసభలో ఉన్నాను. మరో ఏడాదిన్నర పాటు పదవిలో ఉంటాను. ఇప్పటికే 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. ఇంకెన్ని చేయాలి? ఎన్నికలు ఏవైనా ప్రజలు నన్ను గెలిపిస్తూనే వచ్చారు. ఇక ఎక్కడో ఒకచోట ఆగాలి. కొత్త తరాన్ని ముందుకు తీసుకురావాలి. నేను పోటీకి దూరంగా ఉన్నంత మాత్రాన సామాజిక సేవ వదులుకున్నట్టు కాదు. సామాజిక సేవను కొనసాగిస్తూనే ఉంటాను. ముఖ్యంగా గ్రామీణ, గ్రామీణ ప్రాంతాలు, ఆదివాసీల కోసం పనిచేస్తా" అని పవార్ చెప్పారు.

**ఆయనకు బాధ్యత అప్పగిద్దామనుకున్నా..**

తన రాజకీయ జర్నీ గురించి పవార్ వివరిస్తూ, 30 ఏళ్ల క్రితం జాతీయ రాజకీయాలకే పరిమితమై, రాష్ట్ర బాధ్యతను అజిత్ పవార్‌కు అప్పగించాలనని అనుకున్నానని చెప్పారు. సుమారు ఈ 25-30 ఏళ్లు రాష్ట్ర బాధ్యత తానే మోయాల్సి వచ్చిందని, వచ్చే 30 ఏళ్ల కోసం ఏర్పాట్లు చేయాల్సి ఉందని అన్నారు. పవార్ రాజ్యసభ సభ్యత్వం 2026లో ముగియనుంది.

**పవార్ వర్సెస్ పవార్**

బారామతి నియోజకవర్గం పవార్ కుటుంబానికి ఏళ్ల తరబడి కంచుకోటగా నిలుస్తోంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కుటుంబ సభ్యుల మధ్యే పోటీ నెలకొంది. ఏడుసార్లు ఇక్కడి నించి ఎమ్మెల్యేగా ఎన్నికైన అజిత్ పవార్, ఆయన మేనల్లుడు యుగేంద్ర పవార్ ఇక్కడ ముఖాముఖీ తలబడుతున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది



కెనడా ప్రభుత్వంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. కెనడాలో ఓ హిందూ దేవాలయంపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో జైశంకర్ తీవ్రంగా స్పందించారు. కెనడాపై తాను మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నానని... ఒకటి నిరాధార ఆరోపణలు చేస్తోందని, రెండోది భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని, ఇది సరైనది కాదని కేంద్రమంత్రి అన్నారు. మూడోది మనమంతా చూస్తున్నామని, అందుకు ఈ వీడియోనే సాక్ష్యం అని ఆలయంపై దాడి ఘటనను ఉద్దేశించి అన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనే విషయం తెలిసిపోతోందని విమర్శించారు. అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఆ దేశంతో భారత్?కు సత్సంబంధాలు కొనసాగుతాయన్నారు. డొనాల్డ్ ట్రంప్‌తో సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలో ఆ దేశంతో భారత్ మంచి సంబంధాలను కొనసాగించిందని వెల్లడించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహం పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కమలా హారిస్ గెలుపు కోసం స్వగ్రామంలో ప్రత్యేక పూజలు



**తులసేంద్రపురం:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ విజయం సాధించాలని కోరుకుంటూ ఆమె స్వగ్రామమైన తమిళనాడులోని తులసేంద్రపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజలు కమలా హారిస్ గెలుపుకోసం అక్కడి అమ్మవారి ఆలయంలో పూజలు, ప్రార్థనలు చేశారు. హారిస్ తాతగారైన(తల్లికి తండ్రి) పీపీ గోపాలన్ వందేళ్ల క్రితం ఈ గ్రామంలో జన్మించారు. ఆ తర్వాత చెన్నైకి వెళ్లి ప్రభుత్వాధికారిగా రిటైరయ్యారు. కాగా, తులసేంద్రపురం గ్రామంలో హ్యారిస్ విజయం కోరుకుంటూ టెంపుల్ సెర్మనీలో స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ గడ్డపై పుట్టిన ఆడకూతురు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ ఆలయం వెలుపల స్థానిక రాజనీయనేత అరుల్‌మొళి సుధాకర్ ఒక బ్యానర్ ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉన్న ఒక ఫలకంపై విరాళాలు ఇచ్చిన వారి పేర్లలో కమలా హారిస్, ఆమె తాతగారి పేర్లు కూడా ఉండటం విశేషం. కమలా హారిస్ తమలో ఒకరని, ఆమె గెలుస్తారని, ఆమె గెలుపును ప్రకటించగానే బుధవారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేస్తామని సుధాకర్ తెలిపారు. నాలుగేళ్ల క్రితమే తులసేంద్రపురం అంతర్జాతీయ దృష్టిని కూడా ఆకర్షించింది. 2020లో హారిస్ డెమొక్రటిక్ పార్టీ విజయం సాధించాలని కోరుకుంటూ స్థానికులు పూజలు చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైనప్పుడు కూడా బాణసంచా కాల్చి, అన్నదానం చేస్తూ సందడి చేశారు.

## కచ్చితత్వంలేని సమాచారం..




ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో లభించే సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వికిపీడియాలో వివిధ అంశాలకు సంబంధించి పక్షపాత ధోరణి కనిపిస్తోందని, కచ్చితత్వంలేని సమాచారం ఉంటోందని పలువురి నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో వికీపీడియాకు కేంద్రం నోటీసులు పంపించింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని... కానీ వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని కేంద్రం ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా... పబ్లిషర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. ప్రజలకు అందించే సమాచారంలో తమను ప్రచురణకర్తలుగా కాకుండా మధ్యవర్తులుగా చూడాలని వికీపీడియా చెబుతుండగా... కేంద్రం మాత్రం ప్రచురణకర్తగా ఎందుకు చూడవద్దని ప్రశ్నించింది. ఈ నోటీసులకు వికిపీడియా స్పందించిన తర్వాత కేంద్రం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్‌ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## ముడా స్కామ్‌లో లోకాయుక్త నోటీసులు.. విచారణకు హాజరవుతానన్న సీఎం సిద్ధరామయ్య

ముడా స్కామ్‌లో లోకాయుక్త ఎదుట హాజరవుతానని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనకు ఇటీవల లోకాయుక్త విచారణకు రావాలని సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. హుబ్లీ ధార్వాడ్‌లో మంగళవారం ముఖ్యమంత్రి ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకాయుక్త ఎదుట హాజరవుతున్నారా? అని ఆయనను మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ రేపు (బుధవారం) ఉదయం 10 గంటలకు వెళ్తున్నానని బదులిచ్చారు. ఈ నెల 6న విచారణకు రావాలని సిద్ధరామయ్యకు లోకాయుక్త సమన్లు పంపింది. ఇంతకు ముందు ఈ కేసులో సీఎం భార్య పార్వతిని అక్టోబర్ 25న విచారించారు. ఆమె సోదరుడు మల్లికార్జున స్వామితో పాటు దేవరాజులను విచారించింది. దేవరాజు వద్ద మల్లికార్జున స్వామి భూమిని కొనుగోలు చేసి తన సోదరి పార్వతికి బహుమతిగా ఇచ్చారు. అయితే, సీఎం సిద్ధరామయ్య ఎలాంటి తప్పు చేయలేదని.. ఆయనను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని.. అందుకే ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముడా స్కామ్‌లో మాజీ కమిషన్ డీబీ నటేశ్‌ని ఈడీ ప్రశ్నించింది. విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నది. ముడా భూ కుంభకోణం కేసులో ఈడీ మానీలాండరింగ్ కోణం దర్యాప్తు చేస్తున్నది. కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.